**నీలగిరి ఎక్స్ ప్రెస్**
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644

**నీలగిరి ఎక్స్ ప్రెస్**
ఆటవెలది

జలము లేక భువిన జనులు జీవించరు
చెలిమి లేకయున్న మెలగలేరు
జలము చెలిమిలున్న జగమున ముఖ్యమ్ము
విజయలక్ష్మి వాక్కు వినురనరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 4 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 30-06-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00

# ఫ్రాన్స్‌లో భానుడి భగభగ



- వెయ్యి మందికిపైగా బలి
- విలవిల్లాడుతున్న జనజీవనం
- వృద్ధులే లక్ష్యంగా వడగాల్పుల దాడి
- కిక్కిరిసిన ఆస్పత్రులు, శ్మశానవాటికలు:
- అత్యంత దారుణంగా సైప్రస్ పరిస్థితి

2

# అఫ్ఘానిస్థాన్‌పై పాక్ భీకర దాడి



- చిన్నారులు సహా 35 మంది మృతి
- సహాయక సిబ్బందిని లక్ష్యంగా చేసుకున్న పాక్ సైన్యం
- ప్రతీకార దాడులంటూ పాకిస్థాన్ వాదన
- పిరికిపంద చర్యగా అభివర్ణించిన జబిహుల్లా ముజాహిద్
- అంతర్జాతీయ శాంతిదూతగా నటిస్తూ పొరుగు దేశంపై దాడులు
- పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిపై విమర్శలు

2



# దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతి

- హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలి
- రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి
- ప్రారంభానికి ప్రధాని మోడీకి ఆహ్వానం
- నిర్మాణ సంస్థలతో సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యావత్ దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతిని నిర్మిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నగర నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థలు కూడా భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో కాంట్రాక్టు సంస్థలతో సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత గడువు కంటే ముందే నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం రూ. 50,999 కోట్ల విలువైన పనులు కాంట్రాక్టు సంస్థలకు అప్పగించామని అధికారులు వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్ ఫ్రా, ఎల్పీఎస్ ఇన్ ఫ్రా, సహా అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల లాంటి ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రాజెక్టులు వేగంగా

-మిగతా 2 లో

## రైతు ఆశీర్వాద సభ

# వాయిదా

### వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నిర్ణయం

- వాయిదా పడినా ఆగని 'రైతు భరోసా'
- మంగళవారం నుంచి నిధుల విడుదల
- తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు: రైతుల ఖాతాల్లోకి జమ
- జులై 6, 7 లేదా 8న ముగింపు వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు
- సభా ప్రాంగణంలో బురద కారణంగా మార్పు
- రుణమాఫీ, రైతు భరోసాపై విపక్షాల అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణుడు కరుణించాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వర్షాల నేపథ్యంలో సీఎం ఖమ్మం పర్యటన వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. రైతు భరోసా పంపిణీ అనంతరం రైతు ఆశీర్వాద సభ ఉంటుందన్నారు. చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభా ప్రాంగణాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి డిప్యూటీ సీఎం సోమవారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు

-మిగతా 2 లో





# పరస్పర దాడులు నిలిపివేత

- అంగీకారానికి వచ్చిన ఇరాన్, అమెరికా
- హార్ముజ్‌పై నేడు దోహాలో సంప్రదింపులు

2



# జులై 4న ఖమేనీ అంత్యక్రియలు

- హాజరు కానున్న కేంద్రమంత్రి

2



# వాహనదారులకు ఊరట

- సాధారణ స్థితికి చేరిన ఇంధన సరఫరా:
- మళ్లీ అందుబాటులోకి పూర్తిస్థాయి ఇంధనం
- ఇరాన్-అమెరికా చర్చలతో మెరుగుపడిన పరిస్థితి
- ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌పై తొలగిన ఆంక్షలు:

2

**జూలై 1 ను పెట్రోల్, డీజిల్ ఆంక్షల ఎత్తివేత**



2

# 2028 నుంచి పెట్రోల్ బైకుల రిజిస్ట్రేషన్ బంద్

- రూ.30 లక్షల లోపు ఈ-కార్లకు పన్ను రాయితీ
- విద్యుత్తు వాహనాల పాలసీకి ఢిల్లీ సర్కార్ ఆమోదం

## హరీష్ రావుకు మెంటల్

# బ్యాలెన్స్ తప్పింది



### ప్రజలు ఐదేళ్లకు తీర్పునిచ్చారు... ఎందుకు అసెంబ్లీని రద్దు చేయాలి

- ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు శిక్ష వేస్తూనే ఉన్నారు
- బిజేపీది ఆశకాదు.. అత్యాశ
- రైతు భరోసా నిధులు వారంరోజుల్లో జమ చేస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్న తీరుచూస్తుంటే ఆయనకు మెంటల్ బ్యాలెన్స్ తప్పిందనే అనుమానం కలుగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయాలన్న హరీష్ రావు

-మిగతా 2 లో



## ప్రపంచ దేశాలు

# అతలాకుతలం

- 17 ఏండ్లలో అత్యంత బలహీన నైరుతి ఆరంభమిదే
- సాధారణం కంటే 42% తక్కువగా జూన్ వర్షపాతం
- 166 ప్రధాన రిజర్వాయర్లలో 25 శాతమే నీటి నిల్వ!
- వేడెక్కుతున్న అట్లాంటిక్.. పసిఫిక్‌లో ఎల్‌నినో
- ఐరోపా, ఉత్తర అమెరికాలో అధిక ఉష్ణోగ్రతలు
- వర్షాభావంతో భారత ఉప ఖండంలో కరువు!

**న్యూఢిల్లీ,**
రెండు మహాసముద్రాలు పలు ప్రపంచ దేశాల్లో కోట్ల మందిని అతలాకుతలం చేస్తున్నాయి. ఒకటి అట్లాంటిక్ మహా సముద్రం కాగా, రెండోది పసిఫిక్ మహాసముద్రం. కొన్ని వేల కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రెండు మహాసముద్రాలు వాతావరణంలో మార్పులకు కారణమవుతున్నాయి. వేడెక్కుతున్న అట్లాంటిక్ మహాసముద్రం కారణంగా ఐరోపా, ఉత్తర అమెరికా ఖండాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతన్నాయి. మరోవైపు పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న ఎల్ నినో కారణంగా భారతదేశంలో

-మిగతా 2 లో



## ఉద్యోగులకు

# తీపికబురు

- మరో రూ.2 వేల కోట్ల బకాయిలు విడుదల
- ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో నిధులు విడుదల
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్ జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి చాటుకుంది. ఉద్యోగులకు తీపికబురు అందించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చింది. బకాయిల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేసింది. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆదేశాల మేరకు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా సోమవారం రూ.రెండు వేల కోట్ల నిధులను విడుదల చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు,

-మిగతా 2 లో

# ఫ్రాన్స్‌లో భానుడి భగభగ

**- వెయ్యి మందికిపైగా బలి**
**-విలవిల్లాడుతున్న జనజీవనం**
**- వృద్ధులే లక్ష్యంగా వడగాల్పుల దాడి**
**- కిక్కిరిసిన ఆస్పత్రులు, శ్మశానవాటికలు:**
**- అత్యంత దారుణంగా సైప్రస్ పరిస్థితి**

పారిస్



యూరోప్‌లో సమ్మర్ సెగ పుట్టిస్తోంది. వేడి తట్టుకోలేక.. జనం విలవిలలాడుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఫ్రాన్స్‌లో మృతుల సంఖ్య భారీగా నమోదు అవుతోంది. సాధారణం కన్నా ఈసారి వెయ్యి మంది అధికంగా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు చెప్పారు. గడిచిన రెండు దశాబ్దాలతో పోలిస్తే, ఈసారి ఎండ తీవ్రత మరీ ఎక్కువగా నమోదు అయినట్లు తెలుస్తోంది. ఫ్రాన్స్‌లోని అనేక ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా 40 డిగ్రీల కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. దీంతో మంగళవారం ఆ దేశంలో అత్యంత వేడి దినంగా నమోదు అయ్యింది. 2003 తర్వాత భారీ స్థాయిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. జూన్ 24వ తేదీ నుంచి అధికంగా సుమారు వెయ్యి మందికిపైగా వేడి వల్ల మృతిచెందినట్లు నేషనల్ పబ్లిక్ హెల్త్ ఏజెన్సీ పేర్కొన్నది. అయితే బాధితుల్లో 85 శాతం మంది 65 ఏళ్ళ దాటినవారే ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఐల్ డీ ఫ్రాన్స్ ప్రాంతంలో మృతుల సంఖ్య 40 శాతం పెరిగినట్లు తెలిసింది. నార్మాండీ, బ్రిట్టనీ, సెంటర్ వాల్ డీ లోయిర్, పేస్ డీ లా లోయిర్, నోవెల్లె అక్విటెయిన్ ప్రాంతాలు కూడా తీవ్ర హీట్‌వేవ్‌కు గురవుతున్నాయి. పారిస్‌లో అనేక ఈవెంట్లను రద్దు చేశారు. వార్షిక ఫ్రైడ్ మార్చ్ కూడా రద్దు అయ్యింది. ఆస్పత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు అధికారులు చెప్పారు. పబ్లిక్ సేవలన్నీ అధిక భారంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సమ్మర్ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆదివారం జర్మనీలో 41.7 డిగ్రీలు, చెక్ రిపబ్లిక్‌లో 41.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. వేసవి కాలంలో ఈ సారి అనేక యూరోప్ దేశాల్లో తీవ్ర నీటి ఎద్దడి ఉన్నట్లు యూరోపియన్ యూనియన్ తెలిపింది. సైప్రస్‌లో అత్యధికంగా 92 శాతం నీటి కొరత ఉన్నట్లు పేర్కొన్నది. మాల్టాలో 66 శాతం, టర్కీ, గ్రీస్, రొమేనియా, పోర్చుగల్ దేశాల్లో 30 శాతంపైనే నీటి సమస్య ఉన్నట్లు తెలుస్తోంది.

# పరస్పర దాడులు నిలిపివేత

**అంగీకారానికి వచ్చిన ఇరాన్, అమెరికా**
**హోర్ముజ్‌పై నేడు దోహాలో సంప్రదింపులు**



-- జనరల్ డెస్క్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు సడలి సాధారణ పరిస్థితులు నెలకొనే అవకాశాలు కన్పిస్తున్నాయి. పరస్పర దాడులను నిలిపివేసేందుకు ఇరాన్, అమెరికా అంగీకరించాయి. హోర్ముజ్ జలసంధిపై ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించుకోవడానికి తిరిగి సంప్రదింపులు ప్రారంభించాలని నిర్ణయించాయి. దీంతో తాత్కాలిక శాంతి ఒడంబడిక సజీవంగానే ఉంటుందన్న ఆశాభావం వ ?యక్తమవుతోంది. 'ఎంఓయూలోని అన్ని అంశాల పైన సాంకేతిక చర్చలు కొనసాగుతాయి. ఇరు పక్షాలు దాడులకు స్వస్తి చెబుతాయి. హోర్ముజ్‌లో నౌకలు స్వేచ్ఛగా ప్రయాణించవచ్చు' అని ఓ అమెరికా అధికారి తెలిపారు. ఈ నెల 17న 14 సూత్రాల అవగాహనా ఒప్పందం (ఎంఓయూ)పై ఇరాన్, అమెరికా సంతకాలు చేసిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారమే హోర్ముజ్‌ను వాణిజ్య నౌకల రాకపోకలకు తెరిచారు. కాగా ఇరు పక్షాల మధ్య మంగళవారం ఖతార్‌లో చర్చలు ప్రారంభం అవుతాయని ఆక్సియాస్ వార్తా సంస్థ తెలియజేసింది. జలసంధిలో ప్రయాణిస్తున్న ఓ వాణిజ్య నౌకపై గురువారం ఇరాన్ దాడి జరిపిన నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో తిరిగి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఎంఓయూ కింద కుదుర్చుకున్న కాల్పుల విరమణను ఇరు దేశాలు బేఖాతరు చేసి దాడులు, ప్రతిదాడులకు దిగాయి. ఆదివారం ఉదయం కువైట్, అమెరికా స్థావరాలపై ఇరాన్ సేనలు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. యుద్ధాన్ని ముగించేందుకు కుదుర్చుకున్న ఒప్పందాన్ని గౌరవించని పక్షంలో ఇరాన్ అనేదే ఉండదని అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఇరు దేశాల మధ్య తాజాగా హింస చోటుచేసుకున్నప్పటికీ ఇరాన్, అమెరికా అధికారులు మాత్రం నేడు దోహాలో సమావేశమవుతారు. ఎంఓయూను సజీవంగా ఉంచేందుకు, మరో సైనిక చర్య జరగకుండా నివారించేందుకు ప్రయత్నిస్తారు.

# జులై 4న ఖమేనీ అంత్యక్రియలు

**హాజరు కానున్న కేంద్రమంత్రి**

న్యూఢిల్లీ,



ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు భారత్ తరపున విదేశాంగ శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా హాజరుకానున్నట్టు సమాచారం. మంత్రి పబిత్రతో పాటు బిహార్ గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ కూడా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా ఖమేనీ అంత్యక్రియలకు రావాలని ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇటీవల ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో భారత్ తరపున కేంద్ర మంత్రి, బిహార్ గవర్నర్ ఇరాన్‌కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా జన్మస్థలమైన మష్హాద్ నగరంలోనే జులై 4న ఆయన అంత్యక్రియలను నిర్వహించనున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు ఫిబ్రవరి 28న దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. తొలి రోజు జరిగిన దాడిలోనే ఖమేనీ కన్నుమూశారు. దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌ను ముందుండి నడిపించారు. ఖమేనీ స్మృత్యర్థం కోమ్ నగరంలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖమేనీ అంత్యక్రియలపై తొలి నుంచీ కొంత సందిగ్ధత నెలకొంది. జూన్‌లో అంత్యక్రియలు పూర్తవుతాయని మొదట్లో వార్తలు వెలువడ్డాయి. అయితే, జులైలో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వ మీడియా ఇటీవల ధ్రువీకరించింది. అంత్యక్రియలకు దాదాపు 20 మిలియన్ల మంది హాజరుకానున్నట్టు ఇరాన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ కూడా ఇరాన్‌కు వెళ్లే అవకాశం ఉంది. ఇక అయతొల్లా ఖమేనీ అనంతరం ఆయన కుమారుడు మొజ్తాబా ఖమేనీ ప్రస్తుతం ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉన్నారు. అయితే, ఆయన ఎక్కడున్నారనే దానిపై స్పష్టత లేదు. మొజ్తాబా ఆరోగ్యంపై కూడా పలు వార్తలు వెలువడ్డాయి. ఆయన కోమాలో ఉండే అవకాశం ఉందని సీనియర్ యూఎస్ అధికారులు పలుమార్లు తెలిపారు.

# ప్రపంచ దేశాలు అతలాకుతలం

మొదటి తరువాయి

నైరుతి రుతుపవనాలకు అవాంతరం ఏర్పడుతున్నది. దీంతో దేశంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనట్టి కరువు పరిస్థితులకు దారితీస్తున్నది. దీంతో న్యూఢిల్లీ నుంచి న్యూయార్క్ వరకు విస్తరించిన ఈ అసాధారణ వాతావరణ పరిస్థితులకు ఈ రెండు మహాసముద్రాలు కారణమవుతున్నాయి.

**ఉష్ణ గుమ్మటాలు బలపడే చాన్స్**

వేడెక్కుతున్న అట్లాంటిక్ మహాసముద్రం కారణంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఐరోపా ఖండంలో వడగాలులు వీయడమే కాకుండా స్పెయిన్, పోర్చుగల్, ఇటలీ, ఫ్రాన్స్ దేశాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటుతున్నాయి. ఈ వాతావరణ ధోరణి పశ్చిమ దిశగా విస్తరిస్తున్నదని, దీంతో ఉష్ణ గుమ్మటాలు బలపడి అమెరికాలో సైతం రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నదని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిరంతరం అధిక వాతావరణ పీడనం ఉండే ప్రాంతంలో భూ ఉపరితలం దగ్గర వేడి గాలులను బంధించినప్పుడు ఉష్ణగుమ్మటం ఏర్పడుతుందని వారు వివరించారు. ఆ సమయంలో దిగువకు వీచే గాలి సంకోచించి వేడెక్కుతుందని, అదే సమయంలో ఆకాశం నిర్మలంగా మారడంతో సూర్యరశ్మి నేలను దహించి వేస్తుందని తెలిపారు.

# అఫ్గానిస్థాన్‌పై పాక్ భీకర దాడి

**-చిన్నారులు సహా 35 మంది మృతి**
**-సహాయక సిబ్బందిని లక్ష్యంగా చేసుకున్న పాక్ సైన్యం**
**- ప్రతీకార దాడులంటూ పాకిస్థాన్ వాదన**
**- పిరికిపంద చర్యగా అభివర్ణించిన జబిహుల్లా ముజాహిద్**
**-అంతర్జాతీయ శాంతిదూతగా నటిస్తూ పొరుగు దేశంపై దాడులు**
**- పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిపై విమర్శలు**



**న్యూఢిల్లీ,**

అంతర్జాతీయ వేదికపై అమెరికా, ఇరాన్ దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు మధ్యవర్తిత్వం వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్న పాకిస్థాన్ తన సొంత సరిహద్దుల్లో మాత్రం అఫ్గానిస్థాన్ పై భీకర దాడులకు పాల్పడుతోంది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం తాజాగా జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 35 మంది మరణించారు. మృతులంతా ఉగ్రవాదులేనని పాకిస్థాన్ వాదిస్తుండగా.. అమాయక పౌరులు, చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అఫ్గానిస్థాన్ ఆరోపిస్తున్నది. ఈ దాడుల్లో పాకిస్థాన్ సైన్యం అనుసరించిన వివాదాస్పద 'డబుల్ ట్యాప్ ' వ్యూహం తీవ్ర విమర్శలకు దారితీసింది. సైనిక పరిభాషలో 'డబుల్ ట్యాప్' అంటే ఒకే ప్రదేశంపై కొద్ది సమయం వ్యవధిలో రెండోసారి దాడి చేయడం. దీన్ని అత్యంత క్రూరమైన, అమానవీయమైన వ్యూహంగా పరిగణిస్తారు. ఎందుకంటే మొదటి దాడి తర్వాత సహాయక చర్యల కోసం వచ్చే సిబ్బంది, వైద్యులు, పౌరులను లక్ష్యంగా చేసుకుని రెండో దాడి జరుపుతారు.

భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి 12:30 గంటలకు పాకిస్థాన్ వైమానిక దళం ఫైటర్ జెట్‌లు అఫ్గానిస్థాన్‌లోని పక్తికా, పక్తియా, కునార్ జిల్లాల్లోని ఇళ్లు, మసీదులపై బాంబులు వేశాయి. సరిగ్గా 25 నిమిషాల తర్వాత అంటే 12:55 గంటలకు శిథిలాల కింద చిక్కుకున్న మహిళలు, పిల్లలను కాపాడేందుకు గ్రామస్థులు పరుగెత్తుకురాగా.. పాకిస్థాన్ సైన్యం రెండోసారి బాంబుల వర్షం కురిపించింది. ఈ రెండో దాడితో మృతులు, క్షతగాత్రుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వందకుపైగా క్షతగాత్రులతో ఆస్పత్రులు నిండిపోయాయి. గతవారం కరాచీలో తమ సైనిక దళాలపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు పాకిస్థాన్ ప్రకటించింది. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ నుంచి విడిపోయిన జమాత్-ఉల్-అహ్రార్ ఉగ్రవాదుల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపామని, ఈ దాడుల్లో 29 మంది ఉగ్రవాదులు హతమయ్యారని పాకిస్థాన్ సమాచార శాఖ మంత్రి అత్తావుల్లా తారర్ తెలిపారు. అయితే పాకిస్థాన్ వాదనను ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపందల చర్య అని, పాకిస్థాన్ దురాక్రమణకు పాల్పడిందని తాలిబన్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ మండిపడ్డారు. ఈ దాడుల్లో 35 మందికిపైగా అమాయక పౌరులు మరణించారని, వీరిలో 4 నుంచి 9 ఏళ్ల వయసున్న చిన్నారులు, వృద్ధులు ఉన్నారని ఆయన తెలిపారు. పాకిస్థాన్‌పై దాడి జరిగినప్పుడు ఆ ప్రాంతంలో ఎలాంటి ఉగ్రవాదులు లేరని, సహాయక చర్యల్లో పాల్గొంటున్న మాపైనే రెండోసారి బాంబు వేశారని అన్నారు. ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు పాకిస్థాన్ అబద్ధాలు చెబుతోంది" అని దాడిలో గాయపడిన ఒక స్థానికుడు ఆవేదన వ్యక్తంచేశాడు. కాగా అఫ్గానిస్థాన్‌లో 2021లో తాలిబన్‌లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాక్-అఫ్గాన్ సంబంధాలు ఉద్రిక్తంగానే ఉన్నాయని, సరిహద్దుల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం ఇస్తోందని పాకిస్థాన్ ఆరోపిస్తుండగా.. తమ భూభాగంలో ఉగ్రవాదులు ఎవరూ లేరని తాలిబన్‌లు స్పష్టం చేస్తున్నారు. గత 9 నెలల్లో పాకిస్థాన్ జరిపిన దాడుల్లో సుమారు 570 మంది అమాయక అఫ్గాన్ పౌరులు ప్రాణాలు కోల్పోయారని నివేదికలు చెబుతున్నాయి. ఒకవైపు అంతర్జాతీయ శాంతిదూతగా వ్యవహరిస్తూ మరోవైపు పొరుగు దేశంపై దాడులకు పాల్పడటం పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిని స్పష్టంచేస్తోంది.

# రైతు ఆశీర్వాద సభ వాయిదా

మొదటి తరువాయి

చేసిన మీడియా సమావేశంలో మంత్రులు మాట్లాడారు. వాతావరణ పరిస్థితులు, వర్షాల కారణంగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్, జగన్నాథపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సభా ప్రాంగణం పూర్తిగా బురదమయంగా మారిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో లక్షలాది మంది రైతుల సమక్షంలో సభ నిర్వహించడం సాధ్యం కాదన్నారు. రైతు భరోసా పంపిణీ పూర్తయిన అనంతరం మరింత వైభవంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుక నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో జులై 3 లేదా 4వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మరో వారం రోజుల వాతావరణ పరిస్థితులను సమీక్షించి, అనుకూలిస్తే జులై 6 లేదా 7, 8వ తేదీల్లో సభ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్టు తెలిపారు.

వర్షం అడ్డపడినా భరోసా ఆగదు : మంత్రి తుమ్మల

రైతు ఆశీర్వాద సభకు వర్షం అడ్డుపడినా రైతు భరోసా నిధుల విడుదల మాత్రం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వానాకాలం సాగు దృష్ట్యా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతు భరోసా నిధుల విడుదలకు సీఎం సిద్ధంగా ఉన్నారని, మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం నిధులను విడుదల చేస్తారని వెల్లడించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ అంశాలపై ప్రతిపక్ష నాయకులు అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేండ్లలో రైతుబంధు కింద రూ. 72 వేల కోట్లు ఇవ్వగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండున్నరేండ్లలోనే రైతు భరోసా ద్వారా రూ. 36 వేల కోట్ల సాయం అందించిందని తెలిపారు. యూరియా యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ యాకూబ్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి, పీఆర్ఎస్ఈ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, డీఆర్డీవో శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 2028 నుంచి పెట్రోల్ బైకుల రిజిస్ట్రేషన్ బంద్

**రూ.30 లక్షల లోపు ఈ-కార్లకు పన్ను రాయితీ**
**విద్యుత్తు వాహనాల పాలసీకి ఢిల్లీ సర్కార్ ఆమోదం**

**న్యూఢిల్లీ :**



దేశ రాజధానిలో స్వచ్ఛ రవాణా విధానం వైపు మళ్లింపును వేగవంతం చేసేందుకు రేఖా గుప్తా ప్రభుత్వం విస్తృత ప్రోత్సాహకాల ప్యాకేజీ ప్రకటించింది. లెఫ్టినెంట్ గవర్నర్ సంధు దీన్ని ఆమోదిస్తే జూలై 1 నుంచి దీన్ని అమలు చేస్తామని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా సోమవారం తెలిపారు. ఈ విధానం 2030 మార్చి 31 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. ఈ విధానంలో విద్యుత్తు కార్లకు పన్ను రాయితీ, కొనుగోలు ప్రోత్సాహకం ఇవ్వనున్నారు. విద్యుత్తు ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసేవారికి మొదటి మూడేండ్లు వరుసగా రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు రాయితీగా ఇవ్వనున్నారు. విద్యుత్తు త్రిచక్ర వాహనాలు కొనేవారికి ఇదే విధంగా రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు ప్రోత్సాహకంగా ఇవ్వనున్నారు. 2027 జనవరి 1 నుంచి కేవలం విద్యుత్తు ఆటో రిక్షాలకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తారు. కొత్త పెట్రోల్, సీఎన్‌జీ ఆధారిత ద్వి చక్ర వాహనాలకు 2028 ఏప్రిల్ 1 నుంచి రిజిస్ట్రేషన్లు చేయరు.

# వాహనదారులకు ఊరట

**-జూలై 1 నుంచి పెట్రోల్, డీజిల్ ఆంక్షల ఎత్తివేత**
**- సాధారణ స్థితికి చేరిన ఇంధన సరఫరా:**
**-మళ్లీ అందుబాటులోకి పూర్తిస్థాయి ఇంధనం**
**-ఇరాన్-అమెరికా చర్చలతో మెరుగుపడిన పరిస్థితి**
**- ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌పై తొలగిన ఆంక్షలు:**



**న్యూఢిల్లీ :**

వాహనదారులకు గుడ్‌న్యూస్. పెట్రోల్, డీజిల్ సరఫరాపై విధించిన ఆంక్షలను కేంద్రం ఎత్తేయనుంది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ సరఫరాపై ఆంక్షలను కొనసాగుతున్న జూలై 1వ తేదీ బుధవారం నుంచి ఎత్తివేస్తున్నట్టు వెల్లడించింది. దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు సాధారణ స్థితికి చేరినందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్రం తెలిపింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత ఏర్పడడంతో.. జూన్ 12వ తేదీన సరఫరాపై కేంద్రం ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఇరాన్, అమెరికా మధ్య శాంతి చర్చలు, ఒప్పందాలు కుదరడంతో పరిస్థితిలో మార్పు వచ్చింది. దాంతో, దేశంలో పెట్రోల్, డీజిల్ సరఫరా మునపటి స్థితికి చేరుకుంది. ఈ నేపథ్యంలోనే ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌పై విధించిన ఆంక్షలను జూలై 1 నుంచి కేంద్రం ఎత్తేయనుంది.

# దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతి

మొదటి తరువాయి

జరుగుతున్నాయని తెలిపారు. పనులు వేగంగా చేసేందుకు అవసరమైన మానవ వనరులు, యంత్రాలు ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5140కి పైగా భారీ యంత్రాలు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్టు మంత్రి నారాయణ సీఎంకు వివరించారు. నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకమూ లేకుండా కొండవీటి వాగు, పాలవాగు ప్రవాహాలు సజావుగా సాగేందుకు వీలుగా వాటిని వెడల్పు చేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. భవిష్యత్ నగరంగా నిర్మిస్తు?న్న అమరావతి నిర్మాణంలో పని చేశామన్న బ్రాండ్ ను కాంట్రాక్టర్లు సంపాదించేలా పనులు చేపట్టాలని సూచించారు. కొందరు వ్యక్తులు కావాలని లిటిగెంట్లుగా మారి రాజధాని పనుల్ని అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని.. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల నివాసాలు, రహదారులు, మౌలిక సదుపాయాలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ పుణ్య క్షేత్రాలు, నదుల నుంచి పవిత్రమైన మట్టి, నీళ్లు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని.. గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని ఆపేశారని సీఎం అన్నారు. గడచిన రెండేళ్లుగా అమరావతి నిర్మాణాన్ని మళ్లీ గాడిలో పెట్టామన్నారు. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా నిర్మాణం చేస్తున్న అమరావతిలో భాగస్వాములం అయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టు సంస్థలు పనిచేయాలని సీఎం సూచించారు. పనులు పూర్తి అయ్యాక రాజధాని నిర్మాణాల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని సీఎం తెలిపారు. నిర్మాణ పనుల వేగంతో పాటు నాణ్యత పై కూడా ఎక్కడా రాజీ లేకుండా చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాలు ఐకానిక్ నిర్మాణాలుగా ఉండాలని పేర్కొన్నారు. అమరావతికి పేరు తెచ్చేలా ఈ భవనాలను నిర్మించాలన్నారు. రాజధాని నిర్మాణంలో చిన్న ఇబ్బందులు కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. ఎల్ అండ్ టీ, షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ, బీఎస్ఆర్, కేఎంవీ సహా వేర్వేరు కాంట్రాక్టు సంస్థలు చేపట్టిన పనులకు సంబంధించిన అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

# హరీష్ రావుకు మెంటల్ బ్యాలెన్స్ తప్పింది

మొదటి తరువాయి

వ్యాఖ్యలపై పై విధంగా స్పందించారు. తెలంగాణ ప్రజానీకం మాకు ఐదేళ్లకు అధికారమిచ్చారు. రెండున్నరేళ్లకే ఎందుకు అసెంబ్లీని రద్దు చేస్తాం. ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. గడచిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ ప్రజల తీర్పు ఏవిధంగా ఉందో హరీష్‌రావుకు తెలుసు. ఇప్పుడు కొత్తగా వచ్చే తీర్పు ఏముంది? రెండుకాళ్లు లేనివాడు చూసుకుందాం రా.. అని సవాలు విసిరినట్లే బిఆర్ఎస్ నాయకుల సవాళ్లు ఉంటున్నాయన్నారు. ఈ ప్రభుత్వం చేసే మంచిపనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్ ఉక్రోషాన్ని వెళ్లగక్కుతున్నారు. నా నియోజకవర్గం పాలేరులో కేటీఆర్ విమర్శలు ఇదే కోవలోకి వస్తాయి. బిఆర్ఎస్ నాయకులు చేసే చిల్లర విమర్శలకు ప్రతిసారీ స్పందించను. ఎప్పుడో ఒకసారి కచ్చితంగా కర్ర కాల్చి వాత పెడతా. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తేనే బాంబులు పేలినట్టుకాదు. ప్రజలు ఛీ కొట్టినా బాంబులు పడ్డట్టే. ఏ వ్యక్తిమీదా వ్యక్తిగత కక్షపూరితమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్ళను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారు. తమిళనాడు లాంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో తీసుకురాం. అధికారంలోకి వస్తామని బిజేపీ పగటికలలు కంటోంది. ఆశ ఉండడంలో తప్పులేదు కానీ ఆ పార్టీ అత్యాశకు పోతోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కనీసం డిపాజిట్ రాని పార్టీ అధికారం గురించి ఆశ పడుతోంది. బిజేపీ, బిఆర్ఎస్ ఒకే తాను ముక్కలు. కాళేశ్వరం అవినీతి, ధర్మల్ పవర్ ఎ÷-లాంట్ అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలని అడిగితే బిజేపీ ఇప్పటివరకు స్పందించలేదు. ఈ సారి రైతు భరోసా నిధులను అనుకున్నదానికంటే రెండు మూడు రోజుల ముందే వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో జమచేస్తాం. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటివరకు 18 నియోజకవర్గాలలో 23 స్థలాలను గుర్తించడం జరిగిందన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. భూముల ధరల సవరణలు ఎక్కడైనా పొరపాటుగా ఎక్కువ ధర నిర్ణయిస్తే సరిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. తాండూరులో ఇదే విధంగా జరిగితే సరిదిద్దడం జరిగింది. అని మంత్రి పొంగులేటి అన్నారు.

# ఉద్యోగులకు తీపికబురు

మొదటి తరువాయి

రిటైర్డ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ జేఏసీ నాయకులకు ఇచ్చిన హామీ మేరకు, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను 100 రోజుల్లో రూ. ఆరు వేల కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గత నెల 29న మొదటి విడతగా రూ.రెండు వేల కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో మరో రూ.రెండు వేల కోట్ల నిధులను విడుదల చేసి తన నిబద్ధతను నిరూపించుకుంది. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నది. అందులో భాగంగా రిటైర్డ్ ఉద్యోగులు, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు సంబంధించిన జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) బకాయిలను వంద శాతం చెల్లించి, వారి ఖాతాలను పూర్తిగా క్లియర్ చేసినట్టు ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో ఎలాంటి పెండింగ్‌లు లేవని స్పష్టం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి గతేడాది సెప్టెంబర్ వరకు ఉన్న కమ్యూటేషన్ బకాయిలన్నింటినీ ప్రభుత్వం పూర్తిగా చెల్లించిందని పేర్కొంది. పెండింగ్‌లో ఉన్న రూ.పది వేలలోపు విలువ కలిగిన చిన్న మొత్తాల బిల్లులన్నింటినీ ప్రభుత్వం పరిష్కరించిందని తెలిపింది. ఈ విభాగంలో దాదాపు ఐదు లక్షలకుపైగా ఉన్న టోకెన్లను గుర్తించి, ఏమాత్రం జాప్యం లేకుండా చెల్లింపులు జరిపినట్టు పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం చూపుతున్న సానుకూల ధోరణి అభినందనీయమని తెలిపారు.

# సిపిఐయు తెలంగాణ ఏకీకరణ సభ




**ఖానాపూర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వరంగల్‌లో సోమవారం జరిగిన ఎం సిపిఐ యు తెలంగాణ రాష్ట్ర ఏకీకరణ సభలో నిర్మల్ జిల్లా నాయకులు అల్లెపు పీటర్, భుఖ్యా సురేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ నాయకుడు మద్ది కాయల అశోక్ ప్రసంగిస్తూ ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలపై చర్చించారు. అధికార పార్టీపై పోరాటాలను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. సభలో రాష్ట్ర కార్యదర్శి గోదగోని రవి, ఉపేందర్ రెడ్డి, అఖిల భారత మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి. స్వరూప, పద్మ, సంధ్య, రూపా, లలితలు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో పోరాటం కొనసాగించాలని, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ రమేష్ ద్వితీయ వర్ధంతి వేడుకలు



**ఖానాపూర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో తనదైన ముద్ర వేసుకున్న గిరిజన నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్గీయ రాథోడ్ రమేష్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.ఖానాపూర్ మండలంలోని బాదంకుర్తి గ్రామపంచాయతీలో ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ప్రజా సేవలు మరువలేనివని నాయకులు కొనియాడారు. అదిలాబాద్‌లోని స్మారక కేంద్రంలో కుమారుడు రితీష్ రాథోడ్, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.ఖానాపూర్ పట్టణంలో కూడా వర్ధంతి కార్యక్రమం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. జగన్నాథ్ విగ్రహం వద్ద ఆయన ఫోటోకు పూలమాలలు వేసి స్మరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాథోడ్ రమేష్ ఆశయాల సాధన కోసం ఆయన కుమారుడు రితీష్ రాథోడ్ బీజేపీ జిల్లా నాయకుడిగా ఎదిగి ఖానాపూర్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఆయనకు ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటామని తెలిపారు.రాథోడ్ రమేష్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే మహానేతగా గుర్తింపు పొందారని నాయకులు పేర్కొన్నారు.

# జూలై 1న వి.బి.జి. రాంజీ చట్టానికి వ్యతిరేకంగా నిరసన



**ఖానాపూర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వి.బి.జి. రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 1న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు ప్రకటించింది.ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మండల అధ్యక్షుడు పానగంటి నరేష్ కుమార్, కార్యదర్శి సుంచుల నారాయణ, ఉపాధ్యక్షుడు నాగుల నర్సాగౌడ్ పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు రూ.800 చెల్లించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జూలై 1న జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజలను పిలుపునిచ్చారు.

# కొత్తపల్లి రిక్వెస్ట్ స్టేజీగా గుర్తింపు

**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్--1 డిపో పరిధిలోని కొత్తపల్లిని రేపటి నుండి (జూన్ 30) 'రిక్వెస్ట్ స్టేజీ'గా గుర్తించినట్లు ఆర్టీసీ అధికారులు ప్రకటించారు.కరీంనగర్--జగిత్యాల రూట్‌లో నడిచే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల డ్రైవర్లు, కండక్టర్లు, హయ్యర్ డ్రైవర్లు ఈ మార్పును గమనించాలని, ప్రయాణికుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థినికి నందీశ్వర అవార్డు



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థిని జె. అదిత్రి రావు (3వ తరగతి) రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రముఖ నృత్యమాల నాట్యకళ వెల్ఫేర్ సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో నటరాజ నందీశ్వర అవార్డును గెలుచుకుంది.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కళలపట్ల నైపుణ్యం అవసరమని, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని అదిత్రి రావును అభినందించారు.

# రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామంలో నిర్వహించిన రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఆయన స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, బిఆర్ఎస్ నాయకులు సలేంద్ర రాములు యాదవ్, కొమరేష్, అంజయ్య, సతీష్, సడి, లింగయ్య, శంకరయ్య, చంటి హరీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అధిక సాంద్రత విత్తన సాగుపై అవగాహన సదస్సు



**పాలకుర్తి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పుట్నూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విత్తన మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ సంపత్ హాజరై రైతులకు ఉచిత పత్తి విత్తనాలు పంపిణీ చేశారు.అధిక సాంద్రత పద్ధతిలో విత్తనాలు నాటే విధానం, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలైన జొన్న, ఆముదం, కంది, వేరుశనగ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని రైతులకు సూచించారు. హెచ్డిపిఎస్ పద్ధతిలో ఎక్కువ మొక్కలు, తక్కువ కాలంలో అధిక దిగుబడి సాధించే విధానాన్ని వివరించారు.ప్రతి విత్తన రకం లక్షణాలు, తెగుళ్ల నిరోధకత, నీటి అవసరం, కోత కాలం వంటి అంశాలను బ్యానర్లు, కరపత్రాల ద్వారా రైతులకు తెలియజేశారు. ప్రభుత్వం సూచించిన 7 రకాల వరి విత్తనాలు అన్ని డీలర్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, ఏఈఓ శ్రీకాంత్, సుష్మ, సువర్ణరేఖతో పాటు రైతులు పాల్గొన్నారు.

# గ్రామీణ రోగులకు నాణ్యమైన సేవలందించాలి -- నాళ్ల వీరన్న



**మహబూబాబాద్, జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించినప్పుడే వైద్య వృత్తికి నిజమైన గౌరవం దక్కుతుందని ప్రముఖ వ్యాపారి, ప్రకాశ్ ఎలక్ట్రికల్స్ యజమాని నాళ్ల వీరన్న అన్నారు.మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (గైనకాలజీ)గా నూతనంగా విధుల్లో చేరిన డాక్టర్ పూల లక్ష్మీప్రియను సోమవారం తన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “వైద్యులు రోగులకు నమ్మకమైన, మానవీయ సేవలు అందించి వారి ఆశీస్సులు పొందాలి” అని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఉద్యోగి గోవర్ధన్, నాగన్న తదితరులు పాల్గొని డాక్టర్ పూల లక్ష్మీప్రియకు శుభాకాంక్షలు తెలిపారు.

# కొల్లం పెంటలో ఎస్ఐఆర్ కార్యక్రమం



**అమ్రాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా అమ్రాబాద్ మండలం, కొల్లం పెంట ఓటు కేంద్రం నెం. 271లో చెంచు గిరిజన కుటుంబాలకు అధికారులు ఇంటింటికీ వెళ్లి గణన పత్రాలను పంపిణీ చేశారు.గిరిజనులు ఉత్సాహంగా పాల్గొని అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించారు. ఉప తహసీల్దార్ ఎన్. రాములు, గుమస్తా విష్ణు, సహాయకుడు పరమేశ్వర్ పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది, నమోదు అధికారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతమైంది.దూర అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఓటరుగా అర్హులైన వారు తమ వివరాలను సరిగా నమోదు చేసుకోవాలని ప్రజలను కోరారు.

# జియో సిగ్నల్స్‌పై వినియోగదారుల నిరసన



**ఖానాపూర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సత్తెనపల్లి గ్రామపంచాయతీలో జియో సిగ్నల్స్ లేకపోవడంతో వినియోగదారులు సోమవారం మొబైల్ ఫోన్లు పైకెత్తి నిరసన తెలిపారు. గత మూడు నెలలుగా విద్యుత్ సమస్య కారణంగా జియో టవర్ పనిచేయకపోవడంతో గ్రామంలోని వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జియో సిమ్‌లు తీసుకున్నప్పటికీ సిగ్నల్స్ కోసం ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించి గ్రామంలో జియో సేవలు పునరుద్ధరించాలని వినియోగదారులు డిమాండ్ చేశారు.

# వర్షం కారణంగా విద్యుత్ అంతరాయం



**ఖానాపూర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో ఖానాపూర్ మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో కొన్ని ఇండ్లు చీకటిలో మగ్గాయి. స్పందించిన విద్యుత్ అధికారులు వర్షం తగ్గిన తర్వాత కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. దీంతో ఆయా వార్డుల వినియోగదారులు అధికారులను అభినందించారు.

# హెలిప్యాడ్ పార్క్ పునరుద్ధరణకు కలెక్టర్‌కు విజ్ఞప్తి



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ నగరంలోని పాత కలెక్టరేట్ వెనుక భాగంలో ఉన్న హెలిప్యాడ్ మైదానాన్ని తిరిగి మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించి, అక్కడ మునుపటిలాగే పార్కును అభివృద్ధి చేయాలని డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గతంలో శాతాబ్ది పార్క్ పేరిట వాకింగ్ ట్రాక్స్, ఫౌంటెన్లు, గ్రీనరీ, పిల్లల ఆట స్థలాలతో ప్రజలకు వినోదం కల్పించిన ఈ పార్క్, కొత్త కలెక్టరేట్ భవన నిర్మాణం కారణంగా మూసివేయబడింది.ప్రస్తుతం నిర్మాణం పూర్తయినందున, హెలిప్యాడ్ స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించి, వాకింగ్ ట్రాక్స్, గార్డెన్, పిల్లల ఆట స్థలాలను ఏర్పాటు చేసి ప్రజలకు మళ్లీ అందుబాటులోకి తేవాలని ఆయన కోరారు.నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పార్క్ పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ కలెక్టర్‌ను అభ్యర్థించారు.

## 42వ గిరిప్రదక్షిణలో పర్యావరణంపై అవగాహన కార్యక్రమం



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
42వ గిరిప్రదక్షిణ సందర్భంగా పూజ్య గురువులు శ్రీ సురేష్ ఆత్మారామ్ మహరాజ్ మొక్కలు నాటి, సీడ్ బాల్స్ విసిరి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టారు.తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని ప్రకృతి అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి పరిరక్షించాలని గురువులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి, సభ్యులు ఇజ్జగిరి శ్రీనివాస్, పాక శ్రీనివాస్, గౌతమ్ విశిష్ట, చెన్న దేవేందర్, కొండూరి సురేష్ పాల్గొన్నారు. భక్తి ఉత్సాహంతో 25 వేల మంది భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు మద్దతు తెలిపారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ 2026--27 లయనిస్టిక్ సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది.ఈ సందర్భంగా లయన్ శివకాంత్ పటేల్ పీఎంజేఫ్ అధ్యక్షుడిగా, లయన్ బట్టు వినోద్ కార్యదర్శిగా, లయన్ మెతుకు చైతన్య ఖజాంచిగా, లయన్ ఐత సూరజ్ సంయుక్త కార్యదర్శిగా, లయన్ కంభం ప్రసాద్ సంయుక్త ఖజాంచిగా, లయన్ ముక్క శరత్ కృష్ణ తక్షణ మాజీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడు శివకాంత్ పటేల్ మాట్లాడుతూ సభ్యులు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ,వి సర్వ్ అనే లయన్స్ ఇంటర్నేషనల్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లి సమాజ సేవలో మరింత ముందుండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులు, ఆహ్వానితులు, దాతలు, శ్రేయోభిలాషులకు నూతన కార్యవర్గం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

## ఘనంగా శిశు మందిర్‌లో జ్యేష్ట పౌర్ణమి యజ్ఞం


**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జ్యేష్ట పౌర్ణమి, ఏరువాక పూర్ణిమ సందర్భంగా యజ్ఞం ఘనంగా నిర్వహించారు.పాఠశాల కార్యదర్శి కోల అన్నా రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, సత్యనారాయణ, కొంజర్ల మహేష్ పాల్గొనగా జ్యోషం అభిలాష్ యజ్ఞం గావించారు. ఏరువాక పూర్ణిమ రైతుల పండుగ అని, పంటలు సుభిక్షంగా పండాలని కోరుకుంటున్నామని కోల అన్నారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, చందా సుధాకర్, కునడి రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.యజ్ఞం సందర్భంగా రైతుల సంక్షేమం, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.

## ఓనర్ కం డ్రైవర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకు ఘన సన్మానం

**ఆమనగల్లు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



తెలంగాణ రాష్ట్ర ఓనర్ కం డ్రైవర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ ఆమనగల్లుకు విచ్చేసిన సందర్భంగా స్థానిక అసోసియేషన్ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఓనర్ కం డ్రైవర్ల సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న కృషిని సభ్యులు అభినందించారు. అనంతరం అసోసియేషన్ బలోపేతం, సభ్యుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎడ్ల శ్రీశైలం, నరమోని తిరుమలేష్, ఎం.డి. ఆరిఫ్, కటకం సత్యం, పూసల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 225 దరఖాస్తులు అందగా, గృహ నిర్మాణ శాఖకు 102, నగరపాలికకు 62 దరఖాస్తులు వచ్చాయి.కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులు, ప్రజావాణి అర్జీలను ఆరోహణక్రమంలో పరిష్కరించాలని సూచించారు. జిల్లాలోని హాస్టళ్లలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల వివరాలు, విద్యార్థుల సంఖ్య, మరమ్మత్తు చేసిన ఏజెన్సీల వివరాలను గూగుల్ షీట్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.అదనంగా, సమాజ సేవలో భాగంగా రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోవాలని, రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా సభ్యత్వ నమోదులో ముందుండాలని ఉద్యోగులు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపుపై ధర్నా

**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



: అర్హులైన నిరుపేదలకు తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణంలో ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్న పేదలు, వితంతువులు అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. వారికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇటీవల జరిగిన కేటాయింపుల్లో అనర్హులకు, ముఖ్యంగా అధికార పార్టీ అనుచరులకు ఇండ్లు ఇచ్చారని ఆరోపిస్తూ, ఈ కేటాయింపులపై ఉన్నత స్థాయి విచారణ జరిపి రద్దు చేయాలని కోరారు. అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేతతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చిగురుమామిడి మండల కేంద్రంలో 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమైక్య భవనానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణం త్వరితగతిన, నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, గ్రామాల్లో సామూహిక భోజనాలు, కార్యక్రమాల కోసం స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలకు ఈ భవనం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.తరువాత బొమ్మనపల్లి గ్రామంలో ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన మంత్రి, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు విధానంపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్డీవో షర్మిల, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో పల్స్ పోలియో మందు వెయ్యడం పూర్తిచేయాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో ఐదేళ్ల లోపు పిల్లలకు నూరు శాతం పల్స్ పోలియో చుక్కలు వేయాలని, రెండు రోజుల్లో తప్పిపోయిన వారిని గుర్తించి మందు వేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆరోగ్య శాఖ సిబ్బందికి ఆదేశించారు. చిగురు మామిడి మండలంలో ఇంటింటి సందర్శన చేసి పోలియో చుక్కలు వేసారా లేదా అని కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అదే సమయంలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఫారాలు పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించి, పారదర్శకంగా, తప్పిదాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు.ప్రజలు బీఎల్‌వోలకు సహకరించాలని, సూపర్వైజర్లు, సిబ్బంది సమన్వయంతో నిర్ణీత గడువులో ఎస్ఐఆర్ పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవాని, ఏఎన్ఎం లక్ష్మి, గ్రామ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై కేసు నమోదు

**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో పాటు పలువురిపై కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.రూరల్ తహసీల్దార్ ఫిర్యాదు మేరకు బొమ్మకల్ శ్రీ రాజరేశ్వర కాలనీలో జూన్ 27న నిషేధిత భూమిలోకి చొరబడ్డారని ఆరోపించారు. ఈ భూమిపై ఆర్డీవో జూన్ 18న స్టేటస్ కో ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే కమలాకర్ కాలనీ వాసులతో కలిసి భూమిలోకి వెళ్లినట్లు వీడియో క్లిప్పింగులు ఉన్నాయని ఫిర్యాదులో వివరించారు.రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, పలు బి.ఎన్.ఎస్. సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, పై అధికారుల సూచనల మేరకు విచారణ కొనసాగిస్తామని తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు యజమానులకు అందజేత



**కరీంనగర్ రూరల్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తీగలగుట్టపల్లి ప్రాంతంలో గత సంవత్సరం పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్లను పోలీసులు సి.ఈ.ఐ.ఆర్ టెక్నాలజీ సహాయంతో ట్రేస్ చేసి యజమానులకు తిరిగి అందజేశారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలానికి చెందిన శ్రీ శైలం, ఇరకుళ్ల గ్రామానికి చెందిన ఎగుర్ల స్వామి తమ ఒప్పో ఫోన్లు పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేయగా, పోలీసులు మంచిర్యాల, జగిత్యాలలో వాటిని గుర్తించారు.రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ఫోన్లను యజమానులకు అందజేశారు. ట్రేసింగ్‌లో కృషి చేసిన టెక్ టీం కానిస్టేబుల్ చిట్యాల రాంసాయి, శైలజలను సీఐ అభినందించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి



**పెద్దపల్లి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రజల అర్జీలను స్వీకరించారు. కరీంనగర్‌కు చెందిన షమిమ్ సుల్తాన ఇంటి స్థలం కరీంనగర్‌లో ఉండటంతో అక్కడే ఇల్లు మంజూరు చేయాలని కోరగా, హౌసింగ్ అధికారులకు రాసి పరిశీలించాలని సూచించారు.రామగుండం జైభీమ్ నగర్‌కు చెందిన గూపాల స్వామి పక్షవాతం కారణంగా ఉద్యోగం ఇవ్వాలని కోరగా, వారధి అధికారికి రాసి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధర్మారం మండలం మేడారం గ్రామానికి చెందిన సాన కొమురయ్య అక్రమంగా పెన్షన్ పొందుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరగా, జిల్లా సంక్షేమ అధికారికి రాసి పరిశీలించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కార్లపై బ్లాక్ ఫిల్మ్‌ల తొలగింపుపై ప్రత్యేక డ్రైవ్



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు బస్ స్టాండ్ ఇన్ గేట్ వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. కార్ల అద్దాలకు నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన బ్లాక్ ఫిల్మ్‌లను టింట్ మీటర్‌తో పరీక్షించి, చట్టాన్ని ఉల్లంఘించిన వాహనాలపై చర్యలు తీసుకున్నారు. సంబంధిత వాహనదారులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, రోడ్డు భద్రత, పారదర్శకత కోసం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించారు.ప్రజలు అనుమతి లేని బ్లాక్ ఫిల్మ్‌లు అమర్చకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, భవిష్యత్తులో కూడా ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, ఎస్ఐలు శ్రీకాంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీ విద్యార్థుల ధర్నా



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాతవాహన యూనివర్సిటీ విద్యార్థులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, లీగల్ నోటీసులపై విద్యార్థులు విశ్వవిద్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.విద్యార్థుల వ్యక్తిగత సమాచారాన్ని యూనివర్సిటీ సిబంది లీక్ చేశారని ఆరోపిస్తూ, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయ సహాయం అందించాలని, ఘటనకు కారణమైన పెంచాల శ్రీనివాస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.డౌన్ డౌన్ వీసీ నినాదాలతో ఆందోళన చేసిన విద్యార్థుల డిమాండ్లను యాజమాన్యం అంగీకరించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఫలితాలు విడుదల



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, స్వయంప్రతిపత్తి, కరీంనగర్ మార్చి--ఏప్రిల్ 2026లో నిర్వహించిన పి.జి. ప్రథమ సెమిస్టర్, మే 2026లో నిర్వహించిన డిగ్రీ రెండవ, నాల్గవ సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ డి. వరలక్ష్మి విడుదల చేశారు. డిగ్రీ 2వ సెమిస్టర్‌లో 67.31%, 4వ సెమిస్టర్‌లో 71.67% విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. పి.జి. ప్రథమ సెమిస్టర్‌లో 163 మంది పరీక్షలు రాయగా 133 మంది ఉత్తీర్ణులై 81.60% శాతం సాధించారు. యం.కాం.లో వంద శాతం ఫలితాలు నమోదయ్యాయి. విద్యార్థినులు తమ ఫలితాలను కళాశాల వెబ్‌సైట్ లేదా ఆన్లైన్ లింక్ ద్వారా తెలుసుకోవచ్చని, వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. రీ వాల్యుయేషన్ లేదా రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేయాలని తెలిపారు.ఉత్తీర్ణులైన విద్యార్థినులను అభినందిస్తూ, మరింత శ్రమించి ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రిన్సిపల్ సూచించారు. మహిళలకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడంలో కళాశాల కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి జి. శ్రీనివాస్ రెడ్డి, అదనపు నియంత్రణాధికారులు కె. సతీష్ కుమార్, బి. రజనీ దేవి, అకడమిక్ కోఆర్డినేటర్ ఎన్. మనోజ్ కుమార్, పి.జి. కోఆర్డినేటర్ ఆర్. మొగిలి పాల్గొన్నారు.

## ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గృహప్రవేశంలో ఎంపీ బైరెడ్డి శబరి





**నందికొట్కూర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్లో ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి, టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి హాజరై తులసిరెడ్డి దంపతులకు పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు కొత్త గృహం వారికి సుఖసంతోషాలు, సిరిసంపదలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# సోషల్ మీడియా -- ప్రపంచాన్ని కలిపిన సాంకేతిక విప్లవం



ఒకప్పుడు సమాచారం తెలుసుకోవడానికి రోజులు పట్టేది. నేడు మాత్రం కేవలం కొన్ని సెకన్లలో ప్రపంచం నలుమూలల వార్తలు మన చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ ద్వారా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ అద్భుతమైన మార్పుకు ప్రధాన కారణం సోషల్ మీడియా. ప్రతి సంవత్సరం జూన్ 30న వరల్డ్ సోషల్ మీడియా డే జరుపుకుంటారు. 2010లో ఒక ప్రముఖ డిజిటల్ మీడియా సంస్థ ప్రారంభించిన ఈ దినోత్సవం, ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడం, సమాచారాన్ని వేగంగా పంచుకోవడం, విద్య, వ్యాపారం, వినోదం, సామాజిక సేవల్లో సోషల్ మీడియా పాత్రను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి వేదికలు కోట్లాది మంది జీవితంలో భాగమయ్యాయి. సమాచార మార్పిడి వేగవంతం కావడం, విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు, వ్యాపారాలకు ప్రచారం, ఉపాధి అవకాశాలు, సామాజిక సేవలు, ప్రజాస్వామ్య బలోపేతం వంటి అనేక రంగాల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. భారతదేశంలో కూడా సోషల్ మీడియా ప్రభావం విశేషంగా ఉంది. ప్రభుత్వ పథకాల ప్రచారం, రైతులకు వ్యవసాయ సమాచారం, విద్యార్థులకు విద్యా అవకాశాలు, ఉద్యోగ సమాచారం, విపత్తుల సమయంలో సహాయక చర్యల సమన్వయం వంటి అంశాల్లో ఇది ఉపయోగపడుతోంది. వరల్డ్ సోషల్ మీడియా డే సందర్భంగా డిజిటల్ అవగాహన సదస్సులు, భద్రతా శిక్షణ కార్యక్రమాలు, విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ పోటీలు, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. సోషల్ మీడియా సరైన విధంగా ఉపయోగిస్తే జ్ఞానాన్ని పెంచుతుంది, అవకాశాలను సృష్టిస్తుంది, ప్రపంచాన్ని మరింత దగ్గర చేస్తుంది. కానీ నిర్లక్ష్యంగా వినియోగిస్తే తప్పుడు సమాచారం, సమయ వృథా, గోప్యత సమస్యలు వంటి ఇబ్బందులు కలిగించవచ్చు. అందువల్ల ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా, సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలి. సోషల్ మీడియా శక్తివంతమైన సాధనం. దానిని సత్యం, బాధ్యత, సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగిద్దాం.

**వ్యాసకర్త**
**మంగయ్య గారి వెంకటేశం**
**నీలగిరి ఎక్స్ప్రెస్ రిపోర్టర్**



# ఎస్సీ స్టడీ సర్కిల్ శిక్షణ ప్రవేశపరీక్ష



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యూపీఎస్సీ సివిల్స్ 2027కు సన్నద్ధమయ్యే ఎస్సీ అభ్యర్థులు ఎస్సీ స్టడీ సర్కిల్ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. హైదరాబాద్‌లోని టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ అందించనున్నారు. కుటుంబ వార్షికాదాయం రూ. 3 లక్షల లోపు ఉన్న ఎస్సీ అభ్యర్థులు జూలై 12లోగా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. జూలై 17న ప్రవేశపరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి శిక్షణ కల్పించనున్నారు.శిక్షణ కాలంలో భోజనం, వసతి, స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు సోషల్ వెల్ఫేర్ ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ తిరుపతి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సోమవారం నీరుకుల్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. సహకార వారోత్సవాల భాగంగా కొత్తగా నిర్మించిన కన్స్యూమర్ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్, డీజిల్ పంప్ తో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గోదాముల నిర్మాణం వేగంగా జరుగుతోందని, రాబోయే రెండు సంవత్సరాల్లో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు నిర్మించనున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ సొసైటీ విత్తన శుద్ధి కేంద్రంగా ఎంపికైందని పేర్కొన్నారు. మహిళలకు పెట్రోల్ పంపులు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. గర్రెపల్లి--పెగడపల్లి మధ్య డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్లు మంజూరైనట్లు, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. నీరుకుల గ్రామ ప్రజల కోరిక మేరకు మానేరు వాగు మంచినీరు రెండు నెలల్లో అందిస్తామని, బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, డిసిఓ శ్రీమాల, సీఈవో బూర్గు సంతోష్ కుమార్, పలు గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోశాలలో ఘనంగా రుద్రహోమం



**సుల్తానాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: ఏరువాక పౌర్ణమి సందర్భంగా సుల్తానాబాద్ శ్రీ ధర్మశాస్త్ర గోశాలలో వేదపండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో గణపతి, మహా రుద్రహోమం నిర్వహించారు.సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు అభివృద్ధి చెందాలని, రైతుల జీవనంలో వెలుగులు నిండాలని, గోసంపద పెరిగి సమాజానికి సమృద్ధిగా ఆహారం లభించాలని ప్రార్థించారు. గోశాలలో ప్రతి పౌర్ణమి రోజు హోమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపక అధ్యక్షులు బండారి భాగ్యలక్ష్మి--సూర్య దంపతులు, పీసపాటి ఆంజనేయ శర్మ, గుండ రవీందర్, లెక్కల గంగాధర్ దంపతులు, రాకేష్, మహేష్ పటేల్, కొమురవెల్లి శ్రీధర్, పల్ల ఆనందం, మార్వాడీలు సురేష్ శర్మ దంపతులు, తారన్, హరీష్, తోలారం మాలి, శ్రీ కన్యకా పరమేశ్వరి మాత పారాయణం గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**



**సిద్దిపేట, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతిపత్రాలను స్వీకరించారు. మొత్తం 162 దరఖాస్తులు అందగా, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారంపై నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, అందువల్ల ప్రతి దరఖాస్తుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని లక్ష్మీ కిరణ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై ఎస్ఎఫ్ఐ నిరసన



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. లోక్ భవన్ ముట్టడి పిలుపు నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి గట్టు ఆకాశ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ, పేపర్ లీకేజీ కారణంగా లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవకుండా పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందని అన్నారు. నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మరోసారి డిమాండ్ చేసింది.

# బొడ్రాయి కార్యక్రమంలో పాల్గొన్న మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ మహాలక్ష్మి, భూలక్ష్మి సహిత బొడ్రాయి కొలుపు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొని మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# అంగరంగ వైభవంగా వరుణ పాశుపత అభిషేకం




**జమ్మికుంట, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆషాఢ పౌర్ణమి సందర్భంగా జమ్మికుంట శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వరుణ పాశుపత అభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పర్యవేక్షణలో, అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో, భవాని భజన మండలి సభ్యులు, భక్తుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి ఘనసన్మానం



**జమ్మికుంట, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన లెంకలపల్లి శరత్ కుమార్‌కు శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ఘనసన్మానం చేశారు. సభ్యులు మాట్లాడుతూ, ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. శరత్ కుమార్ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు, స్థానికులు పాల్గొని శరత్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆడజన్మ -నిశ్శబ్ద పోరాటాల ప్రతిబింబం



**ఈ** ప్రపంచంలో అమ్మాయిగా పుట్టడం ఒక వార్త అయితే, పెరగడం నిరంతర పోరాటం. బతకడం ప్రతి క్షణం ఒక సవాలు. నేటి సమాజంలో సగటు స్త్రీ ఎదుర్కొంటున్న కఠిన వాస్తవానికి ఇది నిలువెత్తు అద్దం. పైకి నవ్వుతూ కనిపించే ప్రతి మహిళ వెనుక చెప్పుకోలేని ఒక నిశ్శబ్ద రోదనం దాగి ఉంటుంది.

చిన్నతనం నుంచే ఆంక్షల వలయంలో ఆమె జీవితం సాగుతుంది. అలా నడవకు, అలా కూర్చోకు, బయట తిరగకు అనే హెచ్చరికల మధ్య బాల్యం కరిగిపోతుంది. చదువుకుని ఎదగాలని కలలు కనగానే నీకు చదువు ఎందుకు? అనే ప్రశ్నలు ఎదురవుతాయి. పెళ్లి విషయంలో కూడా తన ఇష్టాన్ని పక్కన పెట్టి, సమాజం చెప్పినదే అనుసరించాల్సిన పరిస్థితి. పెళ్లి తర్వాత ఇల్లే ప్రపంచమై, వంటగదిలో అందరికీ ఇష్టమైన వంటకాలు వడ్డించే ఆమెకు నీకు ఏం ఇష్టం? అని అడిగే నాథుడు ఉండడు. బాధను వినడానికి ఎవ్వరూ సమయం కేటాయించరు. రాత్రి వేళల్లో ఆమె కన్నీళ్లను చూసేది కేవలం దిండు మాత్రమే. జీవితాంతం అందరి కోసం బతికేస్తూ, నా కోసం నేను ఒక్క రోజైనా బతికానా? అని నిశ్శబ్దంగా ప్రశ్నించుకుంటూ కాలం వెళ్లదీస్తుంది. ఒక అమ్మాయి చనిపోయిన రోజు కేవలం ఒక ప్రాణం మాత్రమే కాదు, వందల కలలు, తీరని చిన్న చిన్న ఆనందాలు కూడా సమాధి అవుతాయి. స్త్రీల పట్ల సమాజం తన ఆలోచనా విధానాన్ని మార్చుకోనంత వరకు, వారి ఇష్టాలకు గుర్తింపు ఇవ్వనంత వరకు ఈ నిశ్శబ్ద పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయి.

స్త్రీ జీవితం ఒక త్యాగం కాదు, ఒక కల. ఆ కలకు సమాజం అడ్డంకి కాకుండా, తోడ్పాటు అందించాలి.

వ్యాసకర్త
గొట్టుముక్కుల విజ్ఞాన జ్యోతి
కరీంనగర్



# రాష్ట్రానికి ఆదర్శంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి



**పెద్దపల్లి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రోజుకు సుమారు 1200 మంది వరకు ఓపీ సేవలను వినియోగించుకుంటున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డి. శ్రీధర్ తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి తాగాలని, బయట ఆహారం తీసుకోవద్దని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ఈరోజు ఆసుపత్రిలో గైనకాలజీ విభాగంలో 9 డెలివరీలు, 1 ట్యూబెక్టమీ, 1 సల్పింజెక్టమీ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించగా, ఆర్థోపెడిక్ విభాగంలో 6, జనరల్ సర్జరీలో 2, ఆప్తమాలజీ విభాగంలో 3 శస్త్రచికిత్సలు జరిగాయి. ఆధునిక వైద్య పరికరాల సహకారంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇక రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించడం జిల్లాకు గర్వకారణమని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్‌ను ఘనంగా సన్మానించి, ఆసుపత్రి వార్డులను సందర్శించారు. వైద్యులు మనుషుల రూపంలో ఉన్న దేవుళ్లని కొనియాడుతూ, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అంకితభావానికి ఈ అవార్డులు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించి, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోని ఇతర ఆసుపత్రులకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష, ఉపాధ్యక్షుడు కొండి సతీష్, మహిళా కన్వీనర్ సిరవేని స్వప్న, కోమటిపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ట్రైనర్‌గా గాండ్ల శ్రీనివాస్



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నిర్వహించిన 30 రోజుల ఆన్లైన్ శిక్షణతో పాటు రెండు రోజుల ఆఫ్లైన్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అడ్వకేట్ గాండ్ల శ్రీనివాస్ ప్రొవిజినల్ ట్రైనర్‌గా అర్హత సాధించారు. ముగింపు కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర, ఇంపాక్ట్ క్లబ్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆయనకు సర్టిఫికెట్ అందజేశారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను సమాజ అభివృద్ధికి వినియోగించి యువతకు ప్రేరణగా నిలుస్తానని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, నిర్వాహకులు, శిక్షణార్థులు పాల్గొని ఆయనను అభినందించారు.

# ఓటర్ల జాబితా సవరణలో పాల్గొన్న ప్రణవ్



**హుజురాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగాపూర్ గ్రామంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ పాల్గొన్నారు. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి, బీఎల్ఓలతో కలిసి సవరణ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని కొత్త ఓటర్లను జాబితాలో చేర్చాలని సూచించారు. ప్రతి ఓటు ఎంతో ముఖ్యం కాబట్టి జాగ్రత్తగా నమోదు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షుడు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. రాంపూర్--రంగాపూర్‌లోని బాపూజీ చేనేత సహకార సంఘాన్ని వొడితెల ప్రణవ్ సందర్శించారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి, సంఘాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ముషం వెంకట నారాయణ, ఉపాధ్యక్షుడు జడల వెంకటేశ్వర్లు, కోశాధికారి ముషం రవి, సభ్యులు వెంకటేశ్వర్లు, ప్రభులింగం, సదానందం, శాంతయ్య, బండారి శోభా, పద్మ, జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం, ప్రతినిధి నేరేళ్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ సజ్జు, గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రామచంద్రం, నరసింహ రెడ్డి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిర్సపల్లి, రాజపల్లి, చెల్పూర్, బొత్తలపల్లి, పెద్దపాపయ్యపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సహాయం అందించి ధైర్యం నింపారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల విశ్వాసమే తన బలం, సేవ చేయడమే తన బాధ్యత అని అన్నారు. ఈరోజు బొత్తలపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎండి జావెద్, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కొండాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, కడీసీసీబీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, మాజీ ఎంపీపీ వెంకటేష్, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర గణాంక శాఖ ఉప ప్రాంత కార్యాలయంలో భారతీయ గణాంక శాస్త్ర పితామహుడు ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్ జయంతి సందర్భంగా జాతీయ గణాంక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఆధునిక గణాంక వ్యవస్థకు పునాది వేసి, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ స్థాపనతో గణాంక శాస్త్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన మహలనోబిస్ నమూనా సర్వే విధానాన్ని ప్రవేశపెట్టి ప్రణాళికల రూపకల్పనలో గణాంకాల ప్రాధాన్యాన్ని పెంపొందించారు. ప్రతి సంవత్సరం జూన్ 29న ఆయన జయంతిని జాతీయ గణాంక దినోత్సవంగా జరుపుతూ దేశాభివృద్ధిలో గణాంకాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గోవర్ధన్ శ్రీనివాసరావు, కొమ్మినేని సుధాకర్, కళాశాలల అధ్యాపకులు, గణాంక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 46వ, 35వ డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కరీంనగర్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరాభివృద్ధిలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 46వ, 35వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. రాంనగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్, మున్సిపల్ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు. అదేవిధంగా, 35వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ, బొమ్మకల్ రోడ్డులో తెలంగాణ వారాల సంఘ భవన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. ఎంపీ లాడ్స్ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్ సాదవేని సుజాత--శ్రీనివాస్, కార్పొరేటర్ తోట అనిల్, సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకు అందరూ సహకరించాలి

**-ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్**



**ఆమనగల్లు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్లు 197, 198, 199లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బీఎల్ఏ సూపర్‌వైజర్, మేడిగడ్డ తండా ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మ్యాపింగ్ ప్రక్రియ, వివరాల ధృవీకరణను పరిశీలించి బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఓటరు తమ పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా కచ్చితత్వం, పారదర్శకత కోసం ప్రజలందరూ ఎస్ఐఆర్ కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు. గ్రామస్థాయిలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితాను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో బీఎల్ఓలు సరోజ, జయ, బీఎల్ఏ హారిలాల్ పాల్గొన్నారు.

### పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులు పునరావృతం కాకూడదు -- జిల్లా ఎస్పీ



**నంద్యాల, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ 105 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "చట్ట పరిధిలో ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలి. నిర్ణీత గడువులోపు ఫిర్యాదులను పరిష్కరించాలి. ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలి. ఫిర్యాదుల పట్ల అలసత్వం వద్దు" అని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి తప్పనిసరిగా అందజేయాలని ఆయన సూచించారు.

# సహకార సంఘాల బలోపేతంతోనే రైతుల అభ్యున్నతి

- గంప వెంకటేష్ గుప్తా
- ప్రారంభమైన సహకార సంఘం వారోత్సవాలు
- సింగల్ విండో కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించిన చైర్మన్ గంప వెంకటేష్



**ఆమనగల్లు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలే బలమైన వేదికలని, వాటి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. జాతీయ సహకార సంఘాల వారోత్సవాల సందర్భంగా సోమవారం ఆమనగల్లు సింగిల్ విండో కార్యాలయంలో జెండా ఆవిష్కరించి వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి సహకార పతాకాన్ని ఆవిష్కరించి సహకార ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ "సహకారం ద్వారా శ్రేయస్సు" అనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సహకార సంఘాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘాలను మరింత బలోపేతం చేసి రైతు సభ్యులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు వారి ఆర్థికాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. రైతుల ఐక్యత, సంఘటిత శక్తితో సహకార రంగాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ సహకార సంఘంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, భారతదేశ ప్రగతిలో సహకార రంగం మరింత బలపడేందుకు తమ వంతు కృషి కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు చేగురి వెంకటేష్, బేలి వెంకటేష్, శ్రీపాల్, దోల్యా, జంగమ్మ, జోగు వీరయ్య, రమేష్, సీఈవో పద్మాకర్ రెడ్డి, దేవేందర్, సిబ్బంది అల్లాజీ, డీసీఓ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అమీర్ ఖాన్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధే యువత విజయానికి బాట

**-- తల్లోజు ఆచారి**




**ఆమనగల్లు, జూన్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి రంగంలో అడుగుపెట్టి ఆర్థికంగా ఎదగాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన అంజీ, భరత్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన లి'జమీందార్ కేఫ్'లిను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని, ఉపాధి అవకాశాలను సృష్టించే యువతను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అన్నారు. ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తే యువత ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో ధైర్యంగా అడుగుపెట్టి పట్టుదలతో కృషి చేస్తే విజయాలు సాధించవచ్చని ఆకాంక్షించారు. అనంతరం కేఫ్ నిర్వాహకులు అంజీ, భరత్‌లకు శుభాకాంక్షలు తెలియజేసి వారి వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, కౌన్సిలర్లు మొక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, కో-ఆప్షన్ సభ్యుడు అల్లాజీ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, నాయకులు రేవల్లి రాజు, వెంకటేష్, చంద్రయ్య, గోపాల్, జంగయ్య, శంకరయ్య, శివ, సురేష్, కృష్ణ, హరీష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



**వెల్దండ, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వందేమాతరం ఫౌండేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డి. గోపాల్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కళాశాల యాజమాన్యం కృషి చేయాలి. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు గుద్దటి కిష్టల్, నాయకులు ఎం.డి. రషీద్, కొయ్యల పుల్లయ్య, ఈదులపల్లి శ్రీనివాస్, అధ్యాపకులు ఎస్. విజయలక్ష్మి, ఎన్. ప్రవీణ్, ఎం. శివప్రసాద్, జి. రమేష్, బి. సుమలత, జి. అంజమ్మ, వి. శంకర్, ఐ. చిదానందం, కిరణ్, కాజా బేగం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వ్యాధి నివారణకు ఆరోగ్య అవగాహనే శ్రీరామరక్ష

**-- వైద్యులు డి.ఆర్. పట్నాయక్**



**ఆమనగల్లు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించి, వ్యాధులను ముందుగానే నివారించడమే హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని వైద్యులు డి.ఆర్. పట్నాయక్ అన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో ఆర్‌ఎక్స్‌పర్ట్ (=ఇ-జూవతీ) సూపర్ స్పెషాలిటీ డిజిటల్ క్లినిక్స్ ఆధ్వర్యంలో హెల్త్ అవేర్‌నెస్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య సంరక్షణ, వ్యాధి నివారణ, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఆమనగల్లు బస్టాండ్ ఎదురుగా శ్రీనివాస్ రెడ్డి సందులోని మహాలక్ష్మి ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఆర్‌ఎక్స్‌పర్ట్ డిజిటల్ ఈ-క్లినిక్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన వైద్యుల సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆర్‌ఎక్స్‌పర్ట్ టెలీమెడిసిన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో నమోదైన, జాతీయ స్థాయిలో అవార్డు పొందిన డిజిటల్ ఆరోగ్య సేవా వేదిక అని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మోజీ, డి.ఆర్. పట్నాయక్, సి.హెచ్.వి. రమణ పాల్గొని ప్రజలకు ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యతను వివరించారు.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఎల్‌ఎన్ రెడ్డి



**ఆమనగల్లు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కడ్తాల్ గ్రామానికి చెందిన ఇద్దరు బాధిత కుటుంబాలకు మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు ఎల్‌ఎన్ రెడ్డి సోమవారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వగ్గు జ్యోతి కుటుంబాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మృతురాలి కుమార్తె గౌతమి విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వ్యవసాయ పనులు నిర్వహిస్తుండగా గాయపడిన ముస్లి మహేష్‌ను పరామర్శించి మెరుగైన వైద్యం పొందాలని సూచిస్తూ మరో రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎల్‌ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సేవే తమ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గురిగళ్ల రామచంద్రయ్య, సిద్దిగారి వెంకటేష్, వగ్గు వీరేశ్, సిద్దిగారి రాజశేఖర్, కరుణాకర్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

### జూలై 1న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి



**మహబూబాబాద్, జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పేదలకు ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 1న జరగనున్న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు ఇల్లు లేక అద్దె భారంతో ఇబ్బందులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్థలాలు కేటాయించాలని కోరారు. గుడిసెలను కూల్చివేయడం, నాయకులపై కేసులు నమోదు చేయడాన్ని ఖండించారు. అలాగే జూలై 5--7 తేదీల్లో తొర్రూరులో మూడు రోజుల రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు



**మిర్యాలగూడ, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఆదివారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పాల్గొని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి వేడుకల్లో భాగమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయి. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలి" అని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి, బూడిద సైదులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటి పల్స్ పోలియో సర్వే ముమ్మరం



**మహబూబాబాద్, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం రెండో రోజు ఇంటింటి సర్వే విస్తృతంగా కొనసాగింది. సబ్ సెంటర్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ, కృష్ణ కాలనీ ధర్మన్న జంక్షన్, కాకతీయ కాలనీ ప్రాంతాల్లో జరుగుతున్న సర్వేను సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. పోలియో చుక్కలు వేసిన చిన్నారి ఎడమ చేతి చిటికెన వేలికి గుర్తుగా టిక్ మార్క్ వేయాలి. ఇంటింటికీ వెళ్లి ఎవరూ మిస్ కాకుండా చుక్కలు వేయాలి" అని సూచించారు.ఇప్పటికే రెండో రోజు సర్వే కొనసాగుతుండగా, ఇంట్లో లేని చిన్నారులను మూడో రోజు తప్పనిసరిగా గుర్తించి చుక్కలు వేయాలని ఆయన ఆదేశించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిన చిన్నారులు అక్కడే పోలియో చుక్కలు వేయించుకున్నారా అనే విషయాన్ని నిర్ధారించుకోవాలని, అనవసరంగా మళ్లీ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 96 శాతం లక్ష్యం చేరుకున్నామని, మూడో రోజు నాటికి 100 శాతం లక్ష్యం పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి బృందంలో నలుగురు సభ్యులు ఉండేలా చూసి, ప్రతి వీధి, ప్రతి బజారు, ప్రతి ఇంటిని పూర్తిగా కవర్ చేయాలని ఆదేశించారు.ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో కూడా ప్రత్యేక పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి చిన్నారులకు చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు భవిత, దీనదయావతి, ఆశా వర్కర్లు సరిత, రేణుక, అలాగే ఏఎన్‌ఎం శిక్షణార్థులు పాల్గొన్నారు.

## కొండగట్టు గిరిప్రదక్షిణలో
# లాలపల్లి సర్పంచ్



కొండగట్టు గిరి ప్రదక్షణ లాలపల్లె సర్పంచ్ వెంకట్ రెడ్డి

**ఎలిగేడు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని లాలపల్లి గ్రామ సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి సోమవారం కొండగట్టు అంజనేయ స్వామి ఆలయంలో గిరిప్రదక్షిణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గిరిప్రదక్షిణ సృష్టికర్త శ్రీ సురేష్ ఆత్మరామ్ మహారాజ్‌తో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆలయం చుట్టూ గిరిప్రదక్షిణ చేయడం వల్ల ఆధ్యాత్మిక భావన పెరిగి మనసు ప్రశాంతంగా ఉంటుంది. ముఖ్యంగా పౌర్ణమి రోజుల్లో భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ చేయడం ద్వారా స్వామివారి అనుగ్రహం లభించి భక్తుల కోరికలు నెరవేరుతాయి" అని అన్నారు.ఈ గిరిప్రదక్షిణలో ఆయన వెంట కొప్పేర వీరారెడ్డి, కొప్పేర మహిపాల్ రెడ్డి, కొప్పేర తిరుపతి రెడ్డి, గడ్డం మైపాల్ రెడ్డి, కొప్పేర సంజీవరెడ్డి, కొప్పేర జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన కమ్మరి భ్రమరాంబ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్‌ఎస్ జిల్లా పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సోమవారం తక్షణ సహాయం కింద మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అయినేని లక్ష్మమ్మ, మాజీ సింగిల్ విండో చైర్మన్ భూపాల్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు బండి లక్ష్మయ్య, పోతరపల్లి కృష్ణయ్య, నాగేంద్రం, సత్యనారి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి సీఐ, ఎస్ఐలకు
# వాసవి క్లబ్ సన్మానం





**కల్వకుర్తి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన భీమ్ కుమార్, ఎస్ఐ కురుమూర్తిలను సోమవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరి రమేష్ బాబు, వాసవి క్లబ్ గవర్నర్ కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ, "వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేలా కొనసాగుతున్నాయి. పోలీస్ శాఖతో సమన్వయం మరింత బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులను కలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాజ్యసభ సభ్యుడు వేంనరేందర్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై వినతి పత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేందుకు దెబ్బతిన్న రహదారుల స్థానంలో కొత్త బీటీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. రహదారుల అభివృద్ధి వల్ల విద్య, వైద్యం, వ్యవసాయం, వాణిజ్య రంగాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన వేంనరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన విధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సురభి వెంకటేశ్వర్ రావు, అయిల్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రతి పౌరుని బాధ్యత



**నందికొట్కూరు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పగిడ్యాల మండలంలో మాజీ జెడ్పీటిసి, స్టేట్ వైసిపి పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ, "ప్రతి పౌరుడు తన ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్తగా ఓటరు నమోదు చేయాలి. ఇంటి దగ్గరకు వచ్చిన సిబ్బంది అడిగిన విధంగా ధ్రువీకరించుకోవాలి" అని గ్రామ ప్రజలకు సూచించారు.సోమవారం పగిడ్యాల సచివాలయం--1లో జరిగిన ఎస్ఐ ప్రోగ్రామ్ను పరిశీలించిన ఆయన, బి.ఎల్.ఓ సిబ్బంది, తహసిల్దార్, ఎంపీడీఓలతో సమావేశమయ్యారు. "ప్రతి ఒక్కరి ఓటు అమూల్యమైనది. అలసత్వం వద్దు. త్వరితగతిన నమోదు పూర్తి చేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలి" అని బి.ఎల్.ఓ సిబ్బందిని కోరారు.

# ఎలిగేడు బాలుర వసతిగృహంపై వినతి పత్రం




నిరుపయోగంగా ఉన్న బీసీ హాస్టల్ భవనము



ఎలిగేడు మాజీ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్

**ఎలిగేడు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహాన్ని పునఃప్రారంభించాలని మాజీ ఉప సర్పంచ్ గుడుగుల మహేందర్ సోమవారం ప్రజావాణి ద్వారా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందించారు. 2008లో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ బీసీ హాస్టల్ను విద్యార్థుల సంఖ్య తగ్గిందనే కారణంతో సుల్తానాబాద్‌కు తరలించారని, అనంతరం ఈ భవనంలో బాలుర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసినప్పటికీ సరిపడా వసతులు లేకపోవడంతో తిరిగి తరలించారని ఆయన వివరించారు.లక్షల రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం నిరుపయోగంగా ఉందని, దీనిని మళ్లీ అందుబాటులోకి తీసుకువచ్చి స్థానిక నిరుపేద విద్యార్థులకు విద్యా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నల్గొండ జిల్లా అభివృద్ధే మా లక్ష్యం. ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి



**నల్లగొండ, జూన్ 29( నీలగిరి ఎక్స్ ప్రెస్):** సోమవారం నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయాన్ని పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు  ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు పూజా కార్యక్రమం అనంతరం మాట్లాడిన ఎంపీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పోటాపోటీగా పనిచేస్తున్నామని నల్లగొండ హెడ్ క్వార్టర్లు వారానికి రెండు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటానని నిన్నటి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో జిల్లాలో అభివృద్ధి పనులకు మరింత వేగం పెరిగిందని చెప్పారు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన ప్రాజెక్టులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని  అభివృద్ధి పనులు పూర్తయ్యాకే ప్రజల ముందుకు వెళ్లి ఓట్లు అడుగుతామని ధీమా వ్యక్తంచేశారు నల్గొండ అభివృద్ధిలో ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోమని.. ప్రతి హామీని అమలు చేసి చూపిస్తామని స్పష్టంచేశారు రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల బృందం సమన్వయంతో పనిచేస్తోందని నల్గొండను రాష్ట్రంలోనే ఆదర్శ  జిల్లాగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు  కుందూరు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి,బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-- ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ



**నల్లగొండ, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రికి వినిపించేందుకు అనుమతి నిరాకరించడం నిర్లక్ష్యమని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ ఋణమాఫీ, కార్మికుల వేతనాల పెంపు, త్రిఫ్ట్ పథకం డిపాజిట్లు, చేనేత భరోసా పథకం బకాయిలు, నేతన్న భీమా, హౌస్ కమ్ వర్క్ షెడ్లు, ఆరోగ్య భీమా, జీరో వడ్డీ రుణాలు, వస్త్ర నిల్వల కొనుగోలు, జీరో జీఎస్టీ రద్దు వంటి అంశాలను తక్షణం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన హాండ్‌లూమ్ టెక్స్‌టైల్ బోర్డు, హాండీక్రాఫ్ట్ బోర్డు, మహాత్మాగాంధీ బునకర్ యోజన, ఐసీఐసీఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ వంటి పథకాలను తిరిగి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, పవర్‌లూమ్ యూనియన్ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కర్నాటి వెంకటేశం, గడ్డం దశరథ, వాలుగొండ మధు, పవర్‌లూమ్ యూనియన్ అధ్యక్షుడు గంజి నాగరాజు, వనం రాములు, రాపోలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వీడిన హత్య కేసు మిస్టరీ



**కల్వకుర్తి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రేవల్లి గ్రామ శివారులో జూన్ 26న జరిగిన కర్ల యాదయ్య (50) హత్య కేసును కల్వకుర్తి పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించి నిందితుని అరెస్టు చేశారు.సోమవారం కేసు వివరాలను కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్, ఊరుకొండ ఎస్ఐ రమాదేవి మీడియా ముందు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాలను విశ్లేషించి రేవల్లి గ్రామానికి చెందిన పోలె ఆంజనేయులును జూన్ 29న అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.నిందితుడు అనారోగ్యం, కుటుంబ సమస్యలతో బాధపడుతూ, గ్రామంలో ఉన్న మూఢనమ్మకాల ప్రభావంతో మృతుడు తనపై చేతబడి చేశాడని నమ్మి కక్ష పెంచుకొని కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.హత్యకు ఉపయోగించిన కత్తి, మోటార్‌బైక్, దుస్తులు, మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుని కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసు ఛేదనలో కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్, ఊరుకొండ ఎస్ఐ రమాదేవి, పోలీసు సిబ్బంది బి. చిరంజీవి, ఎం.డి. నసీరుద్దీన్, లింగం గౌడ్, శ్రవణ్, హర్ష, కృష్ణ కీలక పాత్ర పోషించారు. వీరిని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, కల్వకుర్తి డీఎస్పీ సయిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు.

# మరణించిన కార్యకర్త కుటుంబానికి అండగా బీజేపీ



**కల్వకుర్తి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపాలిటీ సిల్లారిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు నాప శివ గత వారం అకాల మరణం చెందారు. ఆయన భార్య, ముగ్గురు కుమార్తెలను ఆదుకోవాలనే ఉద్దేశంతో పార్టీ కార్యకర్తలు, నాయకులు విరాళాలు సేకరించి ?60,000 అందజేశారు.దశదినకర్మ సందర్భంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి పరామర్శించి, కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ బోడ నరసింహ, కౌన్సిలర్ ఏనుగొండ రామకృష్ణ, సీనియర్ నాయకులు సూర్యకృష్ణ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ సభ్యుడు గుండోజు గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు అభి గౌడ్, దేవర్ల మహేష్, హుస్సేన్, పానుగంటి శివకుమార్, రాగిపాణి కాళిదాస్, దామర్ల శేఖర్, జిల్లెల్ల శివ, అంకిఆర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అభివృద్ధికి సేవలు చిరస్మరణీయం



**నందికొట్కూరు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నంద్యాల జిల్లా వ్యవసాయ శాఖలో సుదీర్ఘకాలం నిబద్ధత, నిజాయితీ, సమర్థవంతమైన పరిపాలనతో విశిష్ట సేవలు అందించిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డా. ఎం.సి. మద్దులేటి పదవీ విరమణ సందర్భంగా సోమవారం నంద్యాల పట్టణంలో ఘన సన్మానం నిర్వహించారు.కార్యక్రమానికి జిల్లా ఉప వ్యవసాయ సంచాలకులు గంగాధర్ రావు అధ్యక్షత వహించగా, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సామాజిక సేవకుడు గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ, "రైతు సంక్షేమాన్ని ధ్యేయంగా చేసుకుని విధి నిర్వహణలో నిబద్ధత, పారదర్శకత, క్రమశిక్షణతో సేవలందించిన మద్దులేటి వ్యవసాయ శాఖకు ఆదర్శ అధికారిగా నిలిచారు" అని అభినందించారు.కార్యక్రమంలో నందికొట్కూరు, ఆత్మకూరు, నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె వ్యవసాయ సబ్-డివిజన్‌ల సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, శాఖ సిబ్బంది, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. మద్దులేటికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు:మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ, జూన్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహా బహిరంగ సభను అపూర్వ విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నల్లగొండ ప్రజలు చూపిన అపూర్వ ఆదరణ తమపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. తాము ఊహించిన దానికంటే ఎన్నో రెట్లు అధికంగా ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చి, సభను చారిత్రాత్మక విజయంగా నిలిపారని పేర్కొన్నారు. ఈ విజయానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషే కారణమని మంత్రి కొనియాడారు. గ్రామం నుంచి పట్టణం వరకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త, ప్రతి అభిమాని సభ విజయవంతం



కోసం అహర్నిశలు శ్రమించారని, వారి అంకితభావం వల్లే ఈ సభ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసిందన్నారు. సభ విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ, సభకు తరలివచ్చిన ప్రజలందరికీ,ముఖ్యంగా మహిళలకు, మహిళా సంఘాలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. "నల్లగొండ నియోజకవర్గ ప్రజల ప్రేమ, ఆదరణకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ఒక ప్రజాప్రతినిధిగా మాత్రమే కాదు, కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తాను. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం. మీ అందరి సహకారం, ఆశీస్సులతో నల్లగొండను అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తాను" అని స్పష్టం చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని, నల్లగొండ అభివృద్ధి కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని మంత్రి హామీ ఇచ్చారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



**నంద్యాల, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నంద్యాల కలెక్టరేట్‌లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కార్యాలయం ఆవరణంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి రాష్ట్ర మైనారిటీ న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలు హాజరయ్యారు.నాగలి పట్టి దుక్కి దున్ని రైతులతో మాట్లాడుతూ మంత్రి ఫరూక్, "ఏరువాక పౌర్ణమి రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి. ఈ ఖరీఫ్ సీజన్‌లో సిరిసంపదలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాం. ప్రభుత్వం రైతులకు అన్ని విధాల సహకారం అందిస్తుంది" అని భరోసా ఇచ్చారు.అలాగే, ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని, నీటి ఎద్దడిని తట్టుకునే పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. దీనిపై అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హరి బాబు, జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ జయలక్ష్మి, మార్క్‌ఫెడ్ మేనేజర్ హరినాథ్ రెడ్డి, మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఘనంగా గిరిప్రదక్షిణ



**శ్రీశైలం, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పౌర్ణమి సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో శ్రీ స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణ సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు.సోమవారం సాయంత్రం మహామంగళహారతుల అనంతరం ప్రారంభమయ్యే ఈ గిరిప్రదక్షిణ ఆలయ మహాద్వారం నుండి మొదలై గంగాధర మండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం, అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుతుంది. అక్కడి నుండి సారంగధర మఠం, హేమారెడ్డి మల్లమ్మ మందిరం, మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠం మీదుగా రుద్రవనం చేరి, తిరిగి నందిమండపం వద్ద ముగుస్తుంది.ఈ గిరిప్రదక్షిణలో భక్తులు ప్రాచీన మఠాలు, ఆలయాలను దర్శించుకుంటూ ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవడం జరుగుతుంది. కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తులందరికీ శ్రీస్వామివారి దర్శనం కల్పించబడుతుంది.

# శ్రీ చైతన్య స్కూల్ ఫీజుల దోపిడీపై చర్యలకు ఆర్ఎస్ఎఫ్ డిమాండ్



**నందికొట్కూరు, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ చైతన్య స్కూల్‌లో జరుగుతున్న అధిక ఫీజుల వసూళ్లు, భద్రతా లోపాలు మరియు ఇతర అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ఎఫ్ (రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరమ్) నంద్యాల జిల్లా అధ్యక్షుడు వి. రంగస్వామి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "స్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం, తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేయడం, క్రీడా మైదానం లేకపోవడం, పార్కింగ్ స్థలం లేకపోవడం వల్ల భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయి. స్కూల్‌లోనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అమ్మడం కూడా నిబంధనలకు విరుద్ధం" అని పేర్కొన్నారు.ఈ అంశాలపై సంబంధిత శాఖ అధికారులు వెంటనే తనిఖీ చేసి, వాస్తవాలను నిర్ధారించి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ నాయకుడు రియాజు తదితరులు పాల్గొన్నారు.

# నేర నివారణ లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్



**నంద్యాల, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్య కూడళ్లలో, రద్దీ ప్రదేశాల్లో, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో పోలీసులు వాహనాల తనిఖీలు చేసి, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు.పోలీసులు మాట్లాడుతూ, "వాహనదారులు స్వీయ క్రమశిక్షణతో రహదారి నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు. మోటార్‌సైకిల్‌పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి" అని సూచించారు.అలాగే, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు పిల్లల ప్రాణాలను ప్రమాదంలో పడేయరాదని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలు జరగరాదని స్పష్టం చేశారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను కలిసిన యువ నాయకుడు చైతన్య గౌడ్



**హైదరాబాద్, జూన్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: తెలంగాణలో మూడు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం డివిజన్ బీజేవైఎం యువ నాయకుడు కాకరాల చైతన్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని వీబీఐటీ కళాశాలలో నిర్వహించిన "వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాన్క్లేవ్" కార్యక్రమంలో ఈ భేటీ జరిగింది.దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో విద్యార్థులు ముందుండాలని నితిన్ నబిన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. యువతలో నాయకత్వ లక్షణాల పెంపు, విద్యా అవకాశాలు, స్టార్టప్‌ల ప్రోత్సాహం, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం వంటి అంశాలపై ఆయన విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

## అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు..

**డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన**



**జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరోసారి పెరుగుతున్నాయి. ఈ తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. తాజా అంశాలపై చర్చించేందుకు రావాలని ఇరాన్ కోరిందన్నారు. టెహ్రాన్ అభ్యర్థన మేరకు ఖతార్ రాజధాని దోహా వేదిగా మంగళవారం సమావేశం ఉంటుందని సోషల్ మీడియాలో ఆయన పోస్టు చేశారు. ఇరుదేశాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో తుది ఒప్పందంపైనా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఖతార్‌లో ఈ వారం ఇరాన్, అమెరికా బృందాల మధ్య సమావేశాలు నిర్వహించే ప్రణాళికలేవీ లేవని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరిబబాడి పేర్కొన్నారు. తమ హామీల అమలుకు సంబంధించి అమెరికా తీసుకుంటున్న చర్యల పర్యవేక్షణ, ఖతార్‌తో సంప్రదింపులు యథావిధిగా కొనసాగుతున్నాయని అన్నారు. అయితే దోహాలో మంగళవారం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య చర్చలు జరగనున్నట్లు వస్తున్న వార్తలను తాము ధ్రువీకరించలేమని తెలిపారు. పరిస్థితులు చక్కబడిన తర్వాతే చర్చలు జరుగుతాయని స్పష్టంచేశారు.

## రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే..

**-తిరిగి ఎన్నికైన నేపథ్యంలో ఆ మేరకు గుర్తింపు**



**జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా సోమవారం తిరిగి గుర్తించారు. రాజ్యసభకు మరోసారి ఎన్నికైన నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడిగా ఆయన తిరిగి నియమితులయ్యారు. జూన్ 25తో రాజ్యసభ సభ్యుడిగా మల్లికార్జున ఖర్గే పదవీకాలం ముగిసింది. దీంతో జూన్ 26 నుంచి రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఆయన కొనసాగలేదుకాగా, కాంగ్రెస్ అధ్యక్షుడైన మల్లికార్జున ఖర్గే మరోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో సోమవారం రాజ్యసభ చైర్మన్ కార్యాలయంలో సభ్యుడిగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా మల్లికార్జున ఖర్గేను మరోసారి గుర్తించారు. మరోవైపు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. 'రాజ్యసభకు తిరిగి ఎన్నికైనందున, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుల జీతభత్యాల చట్టం, సంబంధిత నిబంధనల ప్రకారం జూన్ 26 నుంచి అన్ని ప్రయోజనాలు అమలులోకి వచ్చేలా మల్లికార్జున ఖర్గేను రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా రాజ్యసభ చైర్మన్ గుర్తించారు' అని పేర్కొన్నారు.

## జర్మనీలో మాస్ షూటింగ్..

**-ఐదుగురి మృత్యువాత..!**



**జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జర్మనీలో కాల్పులు కలకలం సృష్టించాయి. ఉత్తర జర్మనీలోని స్టేడ్ పట్టణంలో సోమవారం జరిగిన మాస్ షూటింగ్ లో ఐదుగురు మరణించారు. కాల్పుల ఘటనతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. కాల్పులతో సంబంధమున్న ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. మాస్ షూటింగ్‌కు కారణాలపై ఈ ఇద్దరిని పోలీసులు విచారిస్తున్నారు. స్టేడ్ పట్టణంలోని యువ కేంద్రం సమీపంలో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. సిటీ మధ్యలో ఉండే ఈ ప్రాంతంలో ఈమధ్య పెద్ద సంఖ్యలో కార్యకలాపాలు సాగుతున్నాయి. దాంతో, తుపాకులతో వచ్చిన కొందరు అక్కడి వారిపై కాల్పులు జరిపారు. ఒక్కసారిగా కాల్పుల మోతతో జనాలు భయభ్రాంతులకు లోనయ్యారు. బుల్లెట్ గాయాలతో ఐదుగురు చనిపోయారని ఏజెన్సీ ఫ్రాన్స్ ప్రెస్ (ఏఎఫ్‌పీఈ) వార్త సంస్థతో ఓ పోలీసు అధికారి చెప్పారు. సమాచారం అందగానే అక్కడి వెళ్లిన పోలీసులు.. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయండి. మీ ప్రాణాలు కాపాడుకోండి అని అక్కడి వారిని ఆదేశించినట్టు పోలీస్ అధికారి వెల్లడించారు.

## ఉత్తర జర్మనీలో కాల్పులు కలకలం



**ముంబై: జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉత్తర జర్మనీలో కాల్పులు కలకలం సృష్టించాయి. స్టేడ్ పట్టణంలోని యువ కేంద్రం సమీపంలో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. కాల్పుల ఘటనతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. కాల్పులతో సంబంధమున్న ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. సిటీ మధ్యలో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో తుపాకులతో వచ్చిన కొందరు అక్కడి వారిపై కాల్పులు జరిపారు. ఒక్కసారిగా కాల్పుల మోతతో జనాలు భయభ్రాంతులకు లోనయ్యారు. బుల్లెట్ గాయాలతో ఐదుగురు చనిపోయారని ఏజెన్సీ ఫ్రాన్స్ ప్రెస్ (ఏఎఫ్‌పీఈ) వార్త సంస్థతో ఓ పోలీసు అధికారి చెప్పారు. సమాచారం అందగానే అక్కడి వెళ్లిన పోలీసులు.. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారని ఆయన తెలిపారు.

### పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా

# సుఖసంతోషాలతో ఉండాలి

**- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**- ?పెద్దమ్మ తల్లి ఆలయానికి రూ. లక్ష విరాళం**



**ఆమనగల్లు, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం ఆధ్యాత్మిక వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ (రూూఖ) సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం రూ.1 లక్ష విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి, సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాల అభివృద్ధిలో దేవాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఆలయాల అభివృద్ధికి తన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహాయం కోరగానే వెంటనే స్పందించి రూ.1 లక్ష విరాళం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అందించిన విరాళం ఆలయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత సైదులు, ఉపసర్పంచ్ రమేష్ గౌడ్, వార్డు సభ్యులు శివ, శ్రీనాథ్, మల్లేష్, రాంనుంతల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, ఆలయ కమిటీ సభ్యులు కిష్టయ్య, రమేష్, మల్లేష్, జగన్, శ్రీను, గణేష్, రాజు, సైదులు, భాస్కర్, తిరుపతయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభిమాని టీ పాయింట్ లో చాయ్ తాగిన ఎమ్మెల్యే....



**గాంధారి, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గాంధారి మండల కేంద్రంలో గల తాజ్ టీ పాయింట్ వద్ద ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, కాంగ్రెస్ కార్యకర్తలు టీ పాయింట్ వద్ద టీ తాగారు. అనంతరం చాయ్ ప్రియులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వాటి గురించి అవగాహన కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అనంతరం ప్రజలకు చేరుతున్న ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమ విక్రయాలపై విద్యాశాఖ హెచ్చరిక



**నంద్యాల, జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలను పాఠశాల ప్రాంగణంలో విక్రయించడం, తల్లిదండ్రులను నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని బలవంతం చేయడం ఇకపై సహించబోమని జిల్లా విద్యాశాఖ స్పష్టం చేసింది. జిల్లా విద్యాధికారి ఆర్‌సీ నం.1489/బి-4/2026, తేదీ 30-05-2026 ద్వారా అన్ని మండల విద్యాధికారులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు పూర్తిగా నిషేధించబడ్డాయని, తల్లిదండ్రులపై ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యాంశాలు, పాఠ్యపుస్తకాలనే అమలు చేయాలని సూచించారు. మండల విద్యాధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతరం తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులు పాఠశాలలు అక్రమ విక్రయాలు నిర్వహిస్తున్నా లేదా నిర్దిష్ట దుకాణాలను బలవంతపెడుతున్నా వెంటనే సంబంధిత ఎంఈఓ లేదా జిల్లా విద్యాధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని విద్యాశాఖ విజ్ఞప్తి చేసింది.

# ఉలిక్కిపడిన బెంగళూరు

**ఒకే రోజు మూడు హత్యలు..**



**న్యూఢిల్లీ జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఒకే రోజు మూడు హత్యలు జరిగాయి. వేర్వేరుగా జరిగిన ఈ సంఘటనల్లో ఇద్దరు మహిళలు హత్యకు గురికాగా, ఒక నేరస్తుడ్ని ప్రత్యర్థులు నరికి చంపారు. ఈ మూడు హత్యలతో రాజధాని నగరం ఉలిక్కిపడింది. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ మూడు సంఘటనలు జరిగాయి. ఆదివారం మహాలక్ష్మి లేఅవుట్‌లో మొదటి హత్య జరిగింది. పెళ్లి విషయంలో గొడవ కారణంగా 23 ఏళ్ల అంజలిని ఆమె ప్రియుడు రాజీవ్, కత్తితో పొడిచి హత్య చేశాడు. వీరిద్దరూ మూడేళ్లకు పైగా ప్రేమలో ఉన్నారని పోలీసులు తెలిపారు. అయితే రాజీవ్ నేర చరిత్ర కారణంగా ఆ యువతి కుటుంబం వారి సంబంధాన్ని వ్యతిరేకించినట్లు తెలిసిందన్నారు. నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. కాగా, అదే రోజున కొన్ని గంటల్లోనే బొమ్మనహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మునియప్ప లేఅవుట్‌లో మరో మహిళ హత్యకు గురైంది. అద్దె ఇంట్లో నివసిస్తున్న 40 కృష్ణ బర్మన్ గొంతు నులిమి చంపి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమె హత్యపై దర్యాప్తు చేస్తున్నారు. ఆ మహిళ ఇటీవల ఎవరితో మాట్లాడింది? ఆమె కదలికలు, ఇతర వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మరోవైపు ఆదివారం సాయంత్రం జేపీ నగర్ రోడ్డులోని ఐజీ సర్కిల్ సమీపంలో బహిరంగంగా మూడో హత్య జరిగింది. హత్య, హత్యాయత్నం, దోపిడీతో సహా పలు క్రిమినల్ కేసులున్న నేరస్థుడు రాజా అలియాస్ హల్కుక్ రాజాను కారులో వచ్చిన దుండగులు వెంబడించారు. కత్తులు, కొడవళ్లతో దాడి చేసి నరికి చంపారు. పాత కక్షలు, ప్రతీకార చర్యగా ప్రత్యర్థులు అతడ్ని హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఒకే రోజు మూడు హత్యలు జరుగడంతో బెంగళూరు వాసులు ఉలిక్కిపడ్డారు. రాజధాని నగరంలో శాంతిభద్రతలపై ఆందోళన చెందుతున్నారు.

# రాష్ట్రంలో అరు నెలల్లోపే అసెంబ్లీ ఎన్నికలు..

**-సిద్ధంగా ఉండాలని డీఎంకే శ్రేణులకు ఎంకే స్టాలిన్ పిలుపు.**



**న్యూఢిల్లీ జూన్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తమిళనాడు లో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉందని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అన్నారు. మరో ఐదేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మూడు నెలలు లేదా ఆరు నెలల్లో ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. చెన్నై లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బెంజమిన్‌తో పాటు పలువురు ఏఐఏడీఎంకే నేతలు, కార్యకర్తలు డీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ లేదన్నారు. 118 సీట్ల మెజారిటీ అవసరం కాగా ఆ పార్టీకి 108 స్థానాలే వచ్చాయని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇతర పార్టీల మద్దతుతోనే కొనసాగుతోందన్నారు. ఇటీవల వరకు డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతోనే ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అలాంటి ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేమన్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియదని వ్యాఖ్యానించారు. అందుకే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని స్టాలిన్ సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కాకుండా ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కోరారు. డీఎంకేను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీవీకే ప్రభుత్వంపై కూడా స్టాలిన్ విమర్శలు గుప్పించారు. గత నెల రోజులుగా రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందన్నారు. పెట్టుబడిదారులు ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని అన్నారు. మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల కేసులు, దోపిడీలు, పెట్రోల్ బాంబు దాడులు, విద్యుత్ కోతలు పెరిగాయని విమర్శించారు. ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కూడా ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు తమిళనాడులో ఉన్న సుపరిపాలన ఇప్పుడు కనిపించడం లేదన్నారు. ప్రజలు విద్యుత్, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పాలన కంటే ప్రచారంపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు సభలా కాకుండా సినిమా షూటింగ్‌లా మారిపోయాయని ఎద్దేవా చేశారు.